నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | ఏప్రిల్ 07, 2024 | www.navatelangana.com

నేడే ఉగాది కవి సమ్మేళనం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని లుంబిని పాఠశాల, పాలమూరు సాహితీ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షుడు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గల టీచర్స్ కాలనీలోని లుంబిని పాఠశాలలో జరిగే ఈ కవిసమ్మేళనానికి లుంబిని స్కూల్ డైరెక్టర్ కె. లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షత వహిస్తారని, ముఖ్యఅతిథిగా ప్రముఖ సంపాదకులు మణికొండ వేదకుమార్, విశిష్ట అతిథిగా ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి, ప్రధాన వక్తగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు, ఆత్మీయ అతిథులుగా కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి, ప్రముఖ కవి ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ లు పాల్గొంటారని ఆయన తెలిపారు. అలాగే ఉగాది పురస్కారాలను ప్రముఖ నటులు బెల్లం సాయిలు, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత తగుళ్ళ గోపాల్ లకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున కవులు, సాహితీ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మెమెంటో బహూకరించనున్నట్లు ఆయన తెలిపారు.

నర్సరీని ఎంపీడీవో పరిశీలన

నవతెలంగాణ -మహమ్మదాబాద్



నర్సరీలో మొక్కలు నీరు పోసి బాధ్యతగా బతికించుకోవాలని ఎంపీడీవో దేవన్న అన్నారు.శనివారం మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడంతో సరిలో మొక్కలు ఎండిపోకుండా, సక్రమంగా నీరుపోసి బ్రతికించు కోవాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడం వల్ల ఉపాధి హామీ కూలీలకు అన్ని వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెనకాల ఏపీవో హరిచంద్రుడు,అధికారులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ జిల్లా ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక





నవ తెలంగాణ-మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. తెలంగాణ చౌరస్తా రెడ్ క్రాస్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన జిల్లా మహాసభ విజయ వంతంగా ముగిసినట్లు కొత్త నాయకత్వం ప్రకటించింది. 19 మందితో ఏర్పడిన కమిటీ అవకాశం కల్పించింది. అధ్యక్షుడిగా భరత్, కార్యదర్శిగా ప్రశాంత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగంలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటైన మండల కేంద్రలల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. జిల్లాలో విద్యార్థుల వసతి గృహ అద్దె భవనాల్లో కొనసాగుతు న్నాయని అన్నారు. వీటికి సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగంలోని సమస్యలు పరిష్కరించక పోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా ఈశ్వర్.మహేష్,రాధిక సహాయ కార్యదర్శిలుగా నందు, శ్రీనాథ్ కమిటీ సభ్యులుగా.రమాదేవి. సాయి, ఆంజనేయులు. అజయ్,కార్తిక్, ప్రసన్న జీవన్.లను ఎన్నుకున్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ



నవతెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్ నగర్ మండలం మచన్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకీ శనివారం పని ప్రదేశంలో ఓఆర్ఎస్ పెకెట్స్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి హనుమంతు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరాలుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కూలీరేట్ల పెంపు కొరకు అనేక ఉద్యమాలు చేసిందన్నారు. దాని ఫలితం గానే ప్రభుత్వం 28 రూపాయలు పెంచిందని ఈ పెంపు ఏమాత్రం సరిపోదని అన్నారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నానాటికి నిర్వీర్యం చేస్తుందని చట్టంలో ఉన్నటువంటి అనేక మౌలిక వసతులను తీసివేసిందని అన్నారు ముడు నెలల నుంచి పెండింగ్ ఉన్న కూలి డబ్బులు వేంటేనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకీలు దున్న ఖాదర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు

"తొల్త ముద్దెర" కవితాసంపుటి ఆవిష్కరణ

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గల ఎంవీఎస్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని వల్లెకి శిరీష రచించిన "తొల్త ముద్దెర" కవితాసంపుటిని శనివారం కళాశాల ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆవిష్కర్తగా హాజరైన ప్రముఖ కవి ఉదయమిత్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే శిరీష కవితారచన చేయడం అభి నందించదగ్గ విషయమన్నారు. విభిన్నమైన వస్తువులను తీసుకుని రాసిన కవితలు ఆలోచింపజేస్తాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మావతి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కవిత్వం రాయడం, వారిని ప్రోత్సహిస్తున్న అధ్యాపకులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎంవీఎస్. డిగ్రీ కళాశాల నుంచి ఎంతోమంది కవులు ఉద్భవించారన్నారని తెలిపారు. తొలి అడుగుతోనే శిరీష చక్కటి కవిత్వం ఆవిష్కరించిందన్నారు. విశిష్ట అతిథి డాక్టర్ బి.వెంకటయ్య మాట్లాడుతూ తన చుట్టూ ఉన్న సమాజాన్ని తనదైన శైలిలో శిరీష కవిత్వీకరించిందన్నారు. మరో విశిష్ట అతిథి డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ కవిత్వం సమకాలీన సమాజాన్ని ప్రతిబింబించాలన్నారు. కవిత్వం ఏది రాసినా సజీవంగా ఉండాలన్నారు. ఆత్మీయ అతిథి, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత తగుళ్ళ గోపాల్ మాట్లాడుతూ శిరీష చక్కటి పాలమూరు మాండలికంలో కదిలించే కవిత్వం రాసిందన్నారు. యువకవి కె.పి.లక్ష్మీనరసింహ మాట్లాడుతూ సరళమైన పదాలతోనే చిక్కటి కవిత్వం రాసిన శిరీషను అభినందించారు. మరో యువకవి బోల యాదయ్య పుస్తక సమీక్ష చేస్తూ శిరీష కవితారచనలో విభిన్న అంశాలు కనిపిస్తాయన్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను కవిత్వీకరించిందన్నారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ సి. నరసింహులు, బూర్గుల స్వరూప, గోవిందు గోవర్ధన్, ఎన్టీఆర్ మహిళా డిగ్రీకళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ విఠలాపురం పుష్పలత పాల్గొన్నారు.

పార్లమెంట్ కాంగ్రెస్ మైనార్టీ కోఇన్‌ఛార్జి గా పీర్ మహ్మద్ సాధిక్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్టా కాంగ్రెస్ మైనార్టీ విభాగం మహబూబ్ నగర్ పార్లమెంట్ కో-ఇన్‌చార్జి గా జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు పీర్ మహ్మద్ సాధిక్ నియమి తులయ్యారు.ఈ మేరకు అలిండియా కాంగ్రెస్ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్, తెలంగాణ ఇంచార్జీ ఫర్హాన్ అజ్మి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పీర్ మహ్మద్ సాధిక్ 25 ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం అయన టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ వ్యవహరిస్తున్నారు. పీర్ సాధిక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్లమెంట్ కో-ఇన్ చార్జి గా నియామకం చేసిన ఆలిండియా చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి,వైస్ చైర్మన్‌ఫర్హాన్‌అజ్మి, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

భర్త గొంతు కోసిన భార్య

మిడ్జిల్ : రోజు తాగి వచ్చి ఇబ్బంది పెడుతున్నాడని భర్తను ఎలాగైనా చంపేయాలని అందరూ పండుకున్నాక అర్ధరాత్రి కూరగాయల కోసేఈల పీటతో భర్త ను భార్య గొంతు కోసిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చిల్వెర్ గ్రామంలో చోటు చసుకుంది. ఎస్సై ఆనంద్ పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని చిల్వర్ గ్రామానికి చెందిన మల్లేపల్లి హుస్సేన్ భార్య అలివేల కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిద్ర పోయినారు. పిల్లలు అందరు పండుకున్నాక భార్య అలివేల పండుకున్న భర్త ను ఈల పీటతో అర్ధరాత్రి భర్త గొంతు కూసింది, గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మహబూబ్ నగర్ ఆస్పత్రికి తరలించారు. హుస్సేన్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. హుస్సేన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు.

నాగర్ కర్నూల్‌లో
త్రిముఖ పోటీ

- అభ్యర్థులను ప్రకటించిన రాజకీయ పార్టీలు
- గెలుపోటములకు కీలకం కానున్న దళిత ఓట్లు
- ఎస్సీ నియోజకవర్గం పై ఆశలు పెట్టుకున్న పార్టీలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి సీనియర్ నాయకుల పోటీ
- ప్రచారంలోకి జాతీయ నాయకుల కసరత్తు
- బీజేపీ నుంచి అతి పిన్న వయసు కలిగిన వ్యక్తి బరి







రాష్ట్రంలోనే దళిత సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నది నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లోనే. ఏడు శాసనసభ నియోజకవర్గాలలో అచ్చంపేట అలంపూర్ నియోజకవర్గాలను ఎస్సీలకు కేటాయించారు. మరో 35 రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు జరగనుండగా నాగర్ కర్నూల్ పార్లమెంటు నుండి పోటీ చేయడానికి ప్రధాన పార్టీలు కసరత్తులు మొదలుపెట్టాయి. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన పార్టీలు ప్రచారాణికి శ్రీకారం చుట్టాయి. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి సీనియర్ నాయకులు పోటీపడుతుండగా బీజేపీ నుంచి మాత్రం అతి చిన్న వయసు కలిగి ఉన్నత చదువులు చదివి జడ్పీటీసీగా బాధ్యతలు నిర్వహించిన పోతుగంటి భరత్ ప్రసాద్ రంగంలోకి దిగనున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న దళిత సామాజిక వర్గం ఎటు వైపు మొగ్గు చూపుతారో చూడాలి. సమీకరణలు ఎలా ఉన్నా ఇక్కడ మాత్రం త్రిముఖ పోటీ నెలకొన్నది.

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరగనుండగా ప్రధాన పార్టీల నాయకులు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యంగా జాతీయ నాయకులు ప్రచారంలోకి దిగడంతో పోటీ రసవత్తరంగా మారనుంది. ఎస్సీ నియోజకవర్గం అయినా నాగర్ కర్నూల్ లో ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో నాయకులు కార్యాచరణ మొదలుపెట్టారు. కాంగ్రెస్ నుండి మాజీ ఎంపీ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లురవి పోటీ చేస్తారని అధిష్టానం ప్రకటించింది. మల్లు రవి ఈ ప్రాంతానికి సుపరిచితుడు అయినప్పటికీ స్థానికేతరుడు అనే పేరు ఉంది. ఎస్సీలలో మాల సామాజిక వర్గానికి చెందినవారు కావడం చేత ఇతనికి మాదిగలు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. అత్యధికంగా మాదిగలు ఉన్న నాగర్కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎలాగైనా పట్టు సాధించాలని బీఆర్ఎస్, బీజేపీలు పావులు కదుపుతున్నాయి. మల్లు రవి మాత్రం అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని గెలుపు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా అనేకమంది నాయకులు వచ్చి బహిరంగ సభల ద్వారా ప్రచారం చేశారు. మల్లు రవి తమ్ముడు భట్టి విక్రమార్క ఉప ముఖ్య మంత్రి కావడం చేత ఎలాగైనా ఈ స్థానానికి గెలిపించుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అన్ని చర్యలు తీసుకుంటుంది.

బీఆర్ఎస్ మాత్రం ఇక్కడినుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బరిలో ఉన్నారు.ఇతను అలంపూర్ వాస్తవ్యుడు. గతంలో షెడ్యూల్ కులాల గురుకులాల ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు.ఇతను ఎస్సీ క్యాడర్ కావడం చేత గురుకులాలలో అనేక మార్పులు తీసుకొచ్చారు. స్వేరో సంస్థను పెట్టి వేలాది మందికి ఉపాధి కల్పించాడు. ఇంకా సర్వీస్ ఉండగానే ఉద్యోగానికి రాజీనామా చేసి బిఎస్పి లో లో చేరారు. ఆ తర్వాత బీఆర్ఎస్ తో బీఎస్పి పొత్తు ఉండాలని ప్రకటన చేయడంతో డిఎస్పి అధినేత్రి కి ఆగ్రహం తెచ్చిపెట్టింది. దీంతో మనస్థాపానికి గురైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిఎస్పి కి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. ఇప్పుడు ఆయన నాగర్ కర్నూల్ బరిలో నిలుస్తున్నారు. బీఎస్పీలో ఉండి అకారణంగా బీఆర్ఎస్ లో చేరడంతో ఇక్కడి ప్రజలకు ఆగ్రహం తెచ్చిపెట్టింది. ఇక్కడ ఉన్న దళితులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించి అనేక రకాలుగా మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ వైపు వెళ్లడం ఆత్మహత్య సదృశ్యం విమర్శలు వస్తున్నాయి. బీజేప నుండి తలపడుతున్న ఎమ్ పి పోతుగంటి రాములు కుమారుడు భరత ప్రసాద్ బరిలో ఉంటున్నారు. ఇతను మిగతా ఇద్దరి కంటే అతి చిన్న వయసు కలిగిన వడు అయినప్పటికీ మంచి విద్యావంతుడు. జడ్పటీసీగా అనుభవం కలిగిన వాడు. ఇతను గెలిపించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ,బీజేపీల నుంచి ఒకే సామాజిక వర్గానికి చెందినవారు బరిలో ఉన్నారు.దీంతో ఓట్లు చీలిపోయే అవకాశాలున్నాయి. అదే జరిగితే మల్లు రవి సునాసంగా గెలుస్తారని అంచాన. మాదిగలంతా ఒకే తాటిపై నిలిచి ఓట్లేస్తే వరప్రసాద్ గానీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్లకు మోడీ అనుకూలం

మాదిగలకు రిజర్వేషన్ లేకపోవడం వల్ల అత్యల్పంగా ఉన్న మాలలు లబ్ధి పొందుతున్నారు. ఈ రాష్ట్రాన్ని 70 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్ 10 ఏళ్ల పరిపాలించిన బీఆర్ఎస్ మాదిగల గురించి ఏనాడు పట్టించుకోలేదు. మోడీ ప్రభుత్వం రిజర్వేషన్ల పట్ల సానుకూలంగా ఉంది. అందుకే ఈ ప్రాంతం నుండి భరత్ కుమార్ ను గెలిపించి రిజర్వేషన్ అమలు కోసం మీరు సహకరించగలరని మనవి.

మంద కష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు

కాలేజీ హాస్టల్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ పై వార్డెన్ల వేధింపులు ఆపాలి : సీఐటయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



హాస్టల్ వర్కర్ల పైన వేధింపులకు పాల్పడుతున్న వార్డెన్లు జ్యోతి రెడ్డి, స్వరూపారాణిల వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. హాస్టల్ వర్కర్లను బదిలీలు చేయాలని డిడి పై ఒత్తిడి తీసుకొచ్చి అనేక రకాల ఆరోపణలకు పాల్పడిన వార్డెన్లపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు కి వినతిపత్రం ఇచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ డీడీ ఇందిరా మేడంకు వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలని బదిలీలు రద్దు పరచాలని, అనవసర ఆరోపణలు మానుకోవాలన్నారు. వర్కర్ల పైన వేధింపులు ఆపాలన్నారు. ఆధిపత్య భావజాలంతో ఉన్న వీరు వర్కర్లను చిన్నచూపు చూడడం వివక్షకు పాల్పడడం సంబంధం లేని పనులు చెప్పి వర్కర్లను ఇబ్బం దులకు గురిచేస్తున్నారని. కావాలని అబద్ధాలు చెప్పి వర్కర్లపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని. ఈ విషయమై డీడీకి, కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కోశాధికారి చంద్రకాంత్, జిల్లా నాయకులు రాజ్ కుమార్ ,మరియు హాస్టల్ వర్కర్స్ సిబ్బంది అలివేల ,శివ లీల, గీత ,లతా శంకరమ్మ ,ఉమా, అంజమ్మలు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు .కలెక్టర్ మోహన్ రావు ప్రత్యేక నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.డీడీ కూడా బదిలీలు ఆపుతా మన్నారు.డీడీ ఆఫీస్ లోనే వారిని పనిలో పెడతామని హామీ ఇచ్చారు.

ప్రజా పోరాటాలలో ఆరితేరిన బిటి రణదీవే

నవతెలంగాణ- మహబూబ్ నగర్



బి.టి. రణధివే గారు 194లో బొంబాయిలో జన్మించి ఏప్రిల్ 6 1990 వరకు పేద ప్రజలను కార్మికులను అంటిపెట్టుకొని ప్రజా పోరాటాలు ఆరితేరిన జీవించిన మహా చరిత్ర ఆయనదని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు అన్నారు. శనివారం టౌన్ లో ఆయన 34వ వర్ధంతిని మున్సిపల్ యూనియన్, హమాలీ యూనియన్, సీఐటీయూ జిల్లా కార్యాలయంలో వర్ధంతిని నిర్వహించారు. సభలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు మాట్లాడుతూ కమ్యూనిస్టు రాజకీయ నాయకుడిగా మరియు ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ప్రసిద్ధి చెందిన వారు బి టి రణధీవే అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా లో 1948 1950 వరకు అంటే రెండు సంవత్సరాలు జీవితం గడిపారని అన్నారు. ఆ తర్వాత స్వాతంత్ర సమరయోధుడిగా తన జీవితాన్ని పేద ప్రజలకు అంకితమయ్యారని అన్నారు. బీటీ రణ దివే 1927 తన చదువును పూర్తి చేసుకొని డిగ్రీని పూర్తి చేశాడని తెలిపారు. 1928లో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియన్ లో చేరాడు అన్నారు. అదే సంవత్సరంలో బొంబాయిలో ఆల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ యొక్క ప్రధాన నాయకుడు అయ్యాడు. బొంబాయి లోని టెక్స్టైల్స్ వర్కర్స్ కి కముఘర్ యూనియన్ లో మరియు రైల్వేలోని కార్మికులందరినీ దేశంలోనే మొట్ట మొదటిసారిగా పోరాటంలోకి తెచ్చిన ఘనత బి టి ఆర్ కి దక్కిందన్నారు దేశ చరిత్రలోనే రైల్వే కార్మికుల పోరాటం ప్రథమం అన్నారు. 1939లో సీఐటీయూ నిర్మాణం కార్యకర్త అయిన విమల్ వివాహం చేసుకున్నాడన్నారు. 1943 లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కమిటీ సభ్యుడుగా ఎన్నికయ్యారని తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామ్యం విప్లవాత్మకమైన పోరాటాలను నడిపిన ఘనత ఆయనకె దక్కిందన్నారు. బ్రిటిష్ వాళ్ళ కాలంలోనే కార్మికుల సమస్యల కోసంక్ సీఐటీయూ సంఘాన్ని ఏర్పాటు చేసి పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఆయన వారసత్వంతో ముందుకెళ్లి ఆయన ఏ లక్ష్యాన్ని కార్మికుల తీసుకున్నాడు ఆ లక్ష్యాలను నెరవేర్చాలని వారు పిలుపునిచ్చారు ఈ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి , సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ సిఐటియు టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్, వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు బాలరాజు యాదమ్మ బజారి హమాలీ యూనియన్ జిల్లా నాయకులు గోనెల ఆంజనేయులు గోనెల నాగరాజు శివ గోకరి నర్సింహులు, హాస్టల్ కార్మికులు గీత సునీత శివ ప్రశాంతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ రైతు కంట కన్నీరు

- రైతు దీక్షలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మహబూబ్‌నగర్‌లో..

జిల్లాలో ఏ రైతును కదిలించిన కన్నీరు కనిపిస్తుందని గత బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు తెలంగాణ చౌరస్తాలు రైతు దీక్ష చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పంటలు ఎండుతున్నాయని,గొంతు తడుపుకునేందుకు కూడా తాగునీరు కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్యాంకర్ల ద్వారా నీటిని కొంటున్నారని, బోర్లు బోర్లు వేసుకున్నారని, గత తొమ్మిదేండ్ల లో ఇలాంటి పరిస్థితి ఎప్పుడు లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతుభరోసా పేరిట కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్కహామీని నిలబెట్టు కోలేదని ఆరోపించారు. రైతుబంధు పూర్తి స్థాయిలో రైతులకి అంద లేదన్నారు. ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమలుకు సాధ్యం కానీ హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిందని.. ఎన్నికల తరువాత అసలు వాటి ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ ముందుచూపు లేక పంటలు ఎండుతున్న పరిస్థితి వచ్చిందన్నారు. ఎండిన పంటలకు వెంటనే ప్రభుత్వం పరిహారం చెల్లించాలని, చనిపోయిన రైతు కుటుంబాలను డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రభుత్వ వైఫల్యాలని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. దీక్షలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మహబూబ్ నగర్ ఎంపీపీ సుధా శ్రీ, హన్వాడ ఎంపీపీ బాలరాజు, మహబూబ్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు శివరాజ్, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, గోపాల్ యాదవ్, తాటి గణేష్, రవికిషన్, కృష్ణయ్య గౌడ్, వడ్ల శేఖర్, రమణ రెడ్డి, గిరిధర్ రెడ్డి, నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, చిట్యాల సుధాకర్, జంబులయ్య, పాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: తెలంగాణ రైతాంగ సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలానగర్ : ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన చెప్పటిన నిరసన దీక్ష విజయవంతమైంది.మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం దీక్ష చేశారు. శిబిరంలో మాజీ మంత్రి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి,నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతి నిధులు రైతులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



జడ్చర్లలో..



యువత క్రీడల్లో రాణించాలి: జడ్పీటీసీ

గండీడ్ : అంబేద్కర్ జయంతి సందర్భంగా కొంరెడ్డిపల్లి గ్రామంలో శనివారం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉంటారన్నారు.కార్యక్రమంలో ఏవి.రాములు బిజెపి రాష్ట్ర నాయకులు,గ్రామా మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,భీమయ్య, టోర్నమెంట్ నిర్వహణ సభ్యులు మోహన్, బి. అంజి,ఆంజనేయులు ,గ్రామ యువకులు, రాములు, విజయ్, రాము, రవీందర్, రాజు,వెంకట్ రాములు,కృష్ణయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

శక్తివంత ప్రక్రియ కవిత్వం

మహబూబ్‌నగర్ : అన్ని భావాల్ని ప్రభావవంతంగా వ్యక్తీకరించే శక్తివంత ప్రక్రియ కవిత్వమని ప్రముఖ కవి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. నాయికంటి నరసింహ శర్మ అభిప్రాయ పడ్డారు. తెలంగాణ సాహితి మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన శ్రీ క్రోధి సంవత్సర ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. సమాజ మార్పులో కవిత్వ పాత్ర, ఉగాది విశిష్టతను ఆయన వివరించారు.కార్యక్రమంలో తెలంగాణ సాహితి సలహాదారులు,ప్రముఖకవి టి.భాస్కరయ్య,కొప్పోలు యాదయ్య , తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన, జిల్లా అధ్యక్షులు ఖాజా మైనద్దిన్, ప్రచార కార్యదర్శి ఆర్. ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే హాజరు

నవతెలంగాణ- బాలానగర్

పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు ఒక్క పొద్దులతో ఉపవాసం ఉంటూ దీక్షలు చేస్తుంటారని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గం లోని ముస్లిం సోదరులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలానగర్ మండల పరిధిలోని మోతీగణపూర్ గ్రామంలో ఈద్గా వద్ద మత పెద్ద లో పాల్గొన్నారు మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

- మండల ఇంచార్జి జనార్ధన్ రెడ్డి

మిడ్జిల్ : పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని బిజెపి పార్టీ మండల ఇంచార్జి ముచ్చర్లపల్లి జనార్ధన్ రెడ్డి,ఊరుకొండ మండల ఇంచార్జి రాజేశ్వర్ అన్నారు.కాంగ్రెస్ మోస పూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి తెలంగాణలో వచ్చిందని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికలలో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని బీజేపీ పార్టీ మండల ఇంచార్జి ముచ్చర్లపల్లి జనార్ధన్ రెడ్డి , ఊరుకొండ మండల ఇంచార్జి రాజేశ్వర్ అన్నారు. బిజెపి పార్టీ ఆయుర్వేదన సందర్భంగా మండలంలోని రాంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, మామిడి మాడ భాస్కర్, రవీందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, అరవిందు, వివిధ గ్రామాలకు చెందిన బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జన జాతరకు తరలిన కాంగ్రెస్ నాయకులు

మిడ్జిల్ : హైదరాబాదులోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి నాయకత్వంలో మిడ్జిల్ మండలంలోని అన్ని గ్రామాల నుండి తాండాల నుండి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు.కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గౌస్ ,నరసింహ,రాజారెడ్డి,మండల నాయకులు మల్లికార్జున రెడ్డి, సాయిలు వెంకటయ్య ,ప్రశాంతి రెడ్డి, కృష్ణ యాదవ్, వెంకటేష్ గౌడు, జహీర్, రమేష్ రావు ,సత్యం గౌడ్ ,నరసింహ, వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు జంగయ్య, జంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: తుక్కుగూడ లో శనివారం కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ ఆధ్వర్యంలో మండలం నుండి ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో జన జాతర సభకు తరలి వెళ్లారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటరాములు,మాజీ సర్పంచ్ రామ్, గిరిధర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు చలో తుక్కుగూడ జన జాతర బహిరంగ సభకు బయలుదేరారు. కార్యక్రమంలో తిరుమలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పోలేపల్లి యాదయ్య, మండల వైస్ ఆర్యల్ సెక్రటరీ నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు లింగం, రాజు ,పోలేపల్లి చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు పోలేపల్లి నరేష్, వల్ల గోపాల్. జి వెంకటయ్య,బి. ప్రవీణ్ యూత్ అధ్యక్షుడు చరణ్.. శ్రీధర్ బయలుదేరారు.

వేసవి సెలవుల్లో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి



వనపర్తి :పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా పాఠశాలలను అన్ని మౌళిక వసతులతో చక్కగా తీర్చిదిద్దుకోవాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు.శనివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పై కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామాల్లో, మున్సిపాలిటీలలో ఉన్న పాఠశాలల్లో ఉన్న సమస్యలు గుర్తించి మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. తాగు నీరు, మరుగుదొడ్లు,విద్యుత్, ఏమైనా రిపేర్లు ఉంటే చేయించ డంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచే విధంగా, బడి ఈడు పిల్లలు అందరూ బడిలో చదువు కొనే విధంగా, పిల్లలకు నాణ్యమైన వైద్య అందే విధంగా చూడాల్సిన బాధ్యత కమిటీ పైన ఉంటుందన్నారు.ఈ అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, ఉప గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర, కార్యనిర్వహక ఇంజనీరు పూర్ణ చందర్, మండల అభివృద్ధి అధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎ పి.యం లు, వి. ఒ అధ్యక్షులు, మెప్మా సభ్యులు, సీసీలు తదితరులు పాల్గొన్నారు

తాగునీటి సమస్యపై వాస్తవక నివేదికలు ఇవ్వాలి



వనపర్తి : తాగు నీటి సమస్య పై క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవిక నివేదికలు ఇవ్వాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ భగీరథ ఇంజనీర్లు, ఎంపీడీవోలు,ఎంపివోలతో గ్రామాల్లో తాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహిం చారు. ప్రతి గ్రామంలో వాస్తవిక నీటి డిమాండు ఎంత ఉంది, మిషన్ భగీరథ ద్వారా ఎంత నీరు సరఫరా అవుతుంది, మిగిలిన నీరు సరఫరా ఏ విధంగా జరగుతుందన్నారు. నీటి సరఫరాలో ఉన్న ప్రస్తుత సమస్యలు ఎంటి, ప్రత్యామ్నాయ మార్గాలు ఏ విధంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు చేసుకున్నారో నివేదికను సాయంత్రం లోగా ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. నివేదిక వాస్తవికతతో ఉండాలని నివేదిక ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలన ఉంటుందని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ.ఈ మేఘా రెడ్డి, ఎంపీడీవో లు, ఎంపీఒ లు తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ వనపర్తి రూరల్

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాత శిశు కేంద్రం దగ్గర అంబలి కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా కోర్టు సీనియర్ జడ్జి రజిని ,వైద్యాధికారి అసిస్టెంట్ డిఎంహెచ్ఓ శ్రీనివాసులు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2024 థీమ్ నా ఆరోగ్యం- నా హక్కు ప్రతి ఒక్కరూ అందరికీ ఆరోగ్యం అనే నినాదాన్ని కట్టుబడి పని చేయాలని జడ్జి అన్నారు .అలాంటప్పుడు కోవిడ్ లాంటి వైరస్ వ్యాధులను అడ్డుకట్ట వెయ్యొచ్చని వారన్నారు ప్రతి ఒక్కరు రోజుకు 30 నిమిషాలు వ్యాయామం యోగ మెడిటేషన్ చేయాలని వారు తెలిపారు. డబ్ల్యూహెచ్ఓ వారు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ప్రపంచ రోగ నిరోధక దినోత్సవం ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రపంచ పొగాకును వ్యతిరేక దినోత్సవం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ప్రపంచ రక్త దాత దినోత్సవ ప్రపంచ హెపటైటిస్, మీద అవగాహన కల్పించాలని సిఆర్పి మీద విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు.

ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా అందజేత

నవతెలంగాణ- పెబ్బేర్

పెబ్బేరు మండలం.తోమాలపల్లి గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా గ్రామంలో నివాసం ఉంటున్న కుటుంబాలకు చీరలు, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో సేవ చేయడమే దైవ ప్రార్థనకు అసలైన నిదర్శనం సేవ చేయడం ద్వారా నే ఆ అల్లా ఆశీస్సులు లభిస్తాయని ఎండి అఫ్రోజ్ తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎంఅధ్యక్షుడు ఎండి ఆఫ్రోజ్,ఉప అధ్యక్షుడు జకీర్, ఎం.డి గౌస్, జాయింట్ సెక్రటరీ అమెర్,సమీర్,ఆమీన్ పాషా, ఇర్ఫాన్ మాలపల్లి మైనారిటీ నాయకులు సలాం గారు,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని ప్రదేశంలో వసతులు కల్పించాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు.

నవ తెలంగాణ - ఆత్మకూరు.



ఉపాధి హామీ పని ప్రదేశంలో ఉపాధి కూలీలతో వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు అన్నారు. ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో వద్ద వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతున్న ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరాలుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కూలీరేట్ల పెంపు కొరకు అనేక ఉద్యమాలు చేసిందన్నారు. దాని ఫలితం గానే ప్రభుత్వం 28 రూపాయలు పెంచిందన్నారు. ఈ పెంపు ఏమాత్రం సరిపోదని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నానాటికి నిర్వీర్యం చేస్తుందన్నారు. చట్టంలో ఉన్నటువంటి అనేక మౌలిక వసతులను తీసివేసిందని అన్నారు. అనంతరం పంచాయతీ సెక్రటరీ తో కలిసి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 150 మంది కూలీలు పాల్గొన్నారు.

వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలు అవసరం

నవ తెలంగాణ- ఆత్మకూరు

వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలు అవసరమని ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ అన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో శనివారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులు చేస్తున్న కూలీల ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,ఎండల్లో తిరగరాదని ,మన శరీరంలో వేడి నీ నియంత్రించి ఆరోగ్యం దెబ్బతింటుందని, దీనితో ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందన్నారు.బయట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటితే శరీరంలో వడదెబ్బ లాంటి పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు, పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన

నవ తెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీలోని మొదటి వార్డు ఖానాపురం గ్రామంలో శనివారం ఉదయం విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ మాట్లాడుతూ..ఆత్మకూర్, అమరచింత మండలాల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు అనగా తాగునీరు, మూత్రశాలలు ,విద్యుత్, మొదలగు వాటి నిర్వహణకు మరమ్మత్తులు గురించి, పరిశీలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈ మహమ్మద్ ఆజాం ,ఉపాధ్యాయులు డి శ్రీనివాసులు, కే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

జన జాతర కు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ పెబ్బేరు

ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తుక్కుగూడలో భారీ బహిరంగ సభ శనివారం సాయంత్రం జరగనుంది. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ తో పాటు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వీరస్వామి నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పటు అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. కార్యక్రమంలో వీరస్వామి నాయుడు ,గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : తుక్కు గూడలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిర్వహించే జన జాతర సభకు మండలం కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, కల్వరాల్ల .,పుల్గర్ చర్ల, గోపాల్ దిన్నె, కొర్లకుంట పలు గ్రామాల నుంచి వెళ్లారు. ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, వల్లభాపురం నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ మాజీ పానగల్ సింగిల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, రమేష్ గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు పార్లమెంట్ ఎన్నికలు సంబంధించిన గ్యారెంటీ పథకాలపై సభలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్గే , జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ వివరించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తరలి వెళ్లిన వారిలో తిరుపతయ్య, అంజి అఖిల్, మధుగని నరసింహ, కుమ్మరి వెంకటస్వామి, బోల మోని వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి, కమ్మరి స్వామి, బస్వరాజ్ గౌడ్, కావలి మహేష్ ,గోపి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా, శివకుమార్ ,గాండ్ల రఘు, కృష్ణదాస్, అమర చింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

వనపర్తి రూరల్ : శనివారం హైదరాబాద్లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 6 గ్యారంటీల సభకు వనపర్తి నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు ఈ కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు జెండ ఊపి ప్రారంభించారు ఈ బహిరంగ సభకు 70 బస్సులు 200 తుఫాన్లు 350 కార్లు బయలుదేరారని వారు తెలిపారు కార్యక్రమంలో నందిమల్ల చంద్ర మౌళి రంగం హనుమన్న బాలు నాయక్ తులసి రామ్ నాయక్ బలరాం నాయక్ రంగం రాములు ఎం అంజి బొంబాయి మన్యం డి, వెంకటేష్ గోర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు

తాగునీటి సమస్య రావొద్దు : కలెక్టర్





నవతెలంగాణ : వనపర్తి

జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగు నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి (రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్ మరియు కార్యదర్శి) శృతి ఓజా ఆదేశించారు. వేసవి కాలంలో తాగు నీటి సమస్య రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించగా వనపర్తి జిల్లాకు శృతి, ఓజా ను నియమించింది. ఇందులో భాగంగా శనివారం ప్రత్యేక అధికారి శృతి ఓజా వనపర్తి జిల్లాను సందర్శించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ఐ.డి.ఒ.సి ప్రజావాణి హాల్లో మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లతో తాగు నీటి సరఫరా, సమస్యల పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో తాగునీటి డిమాండ్ ఎంత ఉంది, సప్లై ఎంత ఇస్తున్నాము అనే వివరాలను మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీరు ను అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండోద్దని, ఎస్.డి.ఎఫ్. ద్వారా మిషన్ భగీరథ కొరకు మంజూరు అయిన పనులు యుద్ధప్రాతిపదికన రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ బోరు బావులు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని ఎంపీడీవో లను ప్రశ్నించారు. ఎక్కడైనా హ్యాబిటేశన్ లో మిషన్ భగీరథ నుంచి నీటి కొరత ఏర్పడితే వెంటనే స్థానికంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకుల పై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా అన్ని చేతి పంపులు మరమ్మతులు చేయించి ఉంచాలని, వాటితో పాటు ప్రభుత్వ బోరుబావులు మరమ్మతులు చేయించి అవసరమైనప్పుడు తాగు నీటి సమస్య వచ్చినప్పుడు నీటి సరఫరా చేసేవిధంగా చూసుకోవాలని సూచించారు. అవసరం అయితే ప్రైవేట్ వ్యక్తుల వ్యవసాయ బోరు బావులు సైతం లీజుకు మాట్లాడి సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేశారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు వాటి ప్రస్తుత స్థితిగతులు ఎంటి అని అడిగి తెలుసుకున్నారు.వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపాలిటీ వార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేసుకొని సమస్యలను అధిగమించెందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటికి సరిపడా తాగు నీరు, నాణ్యమైనది సరఫరా చేసేందుకు ఇప్పటికే జిల్లాస్థాయి అధికారులను మండలస్థాయి ప్రత్యేక అధికారులుగా మండల స్థాయి అధికారులను గ్రామ ప్రత్యేక అధికారులు గా నియమించడం జరిగిందని, వారు క్షేత్రస్థాయిలో పర్యటించి వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ వనపర్తి జిల్లాలో తాగు నీటి సమస్య తలెత్తకుండా రెండు నెలల నుండి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన కార్యాచరణ ప్రణాళికను జిల్లా ప్రత్యేక అధికారిని కి వివరించారు. జిల్లాలో తాగునీటి సమస్యను అధిగమించడానికి జిల్లా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఎస్. డి.ఎఫ్ పనులు మూడు రోజుల్లో పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మే నెలలో తాగు నీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రతేక అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి వారికి మిషన్ భగీరథ నీరు వస్తుందా లేక స్థానిక బోరు నీరు వస్తుందా, నాణ్యమైన నీరు సరఫరా అవుతుందా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనే వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ వివరిస్తూ జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, ముందస్తు ఏర్పాట్లను వివరించారు. తాగునీటి సమస్య ఎక్కడైనా వస్తె వెంటనే పరిష్కరించేందుకు వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఏ.ఈలు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

నవతెలంగాణ - వనపర్తి

నేడు జరగబోతున్న పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని చిత్తుచిత్తుగా ఓడించడమే ఎం రాములుకు మనం ఇచ్చే ఘన నివాళులని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి ఎం. రాములు సంస్మరణ సభను ఆయన ఇంటి దగ్గర జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ పాల్గొని ప్రసంగించారు. ఎం రాములు అమరజీవి అని, ధన్యజీవి అని, ఆయన అనారోగ్యంతో 63 ఏళ్ల వయసులో మరణి ంచడం బాధాకరమన్నారు. ఆయన విద్యార్థి ఉద్యమ ంలోనూ, ఉపాధ్యాయ ఉద్యమంలోనూ, సైన్స్ ఉద్యమం లోనూ, ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) ను బలోపేతం చేయడం, సెక్యులర్ శక్తులను బలోపేతం చేయడం దేశ రాజకీయాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

ఎం రాములు అమరజీవి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

ఎం రాములు అమరజీవి అని, ధన్యజీవి అని,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. ఎం. రాములు అత్యంత క్రమశిక్షణ కలిగిన పోరాట యోధుడని, సూటిగా ఉన్న విషయాలను ఉన్నట్టుగా మాట్లాడే వారని నిత్య అధ్యయనశీలని కొనియాడారు. ఈ సభలో ఎం. రాములు భార్య వెంకటేశ్వరమ్మ, కుమారుడు విక్రమ్ ,అల్లుడు డాక్టర్ శ్రీనివాసులు, బావమరిది చిరంజీవి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, ఆర్. రామ్ రెడ్డి, ఏం. నాగిరెడ్డి, ఎం. కృష్ణయ్య, రఘుపతి రెడ్డి, వీరయ్య లెక్చరర్, ఎస్. నారాయణ, ఏపీ మల్లయ్య, సీనియర్ జర్నలిస్టు ఉషన్న, రాజారాం ప్రకాష్ ప్రజా వాగ్గేయకారుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, డి.బాల్ రెడ్డి, ఏ లక్ష్మి, జిఎస్ గోపి తదితరులు ప్రసంగించారు. సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు జి. మదన్, ఉమా ,రమేష్ ,జిల్లా కమిటీ సభ్యులు ఎం. రాజు , ఆర్. ఎస్ .రమేష్ , ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు శివ పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నిక

- బలపరీక్షలో నెగ్గిన కాంగ్రెస్
- బలపరీక్షకు 11 మంది కౌన్సిలర్లు గైహాజర్

నవతెలంగాణ - వనపర్తి రూరల్



శనివారం నాడు మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా అయింది మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఆర్డీవో పద్మావతి వ్యవహరించారు ఈ సమావేశానికి కాంగ్రెస్ బిఆర్ఎస్ తెలుగుదేశం పార్టీకి చెందిన మొత్తం 22 మంది కౌన్సిలర్లు లతోపాటు ఎక్స్ అఫీషియ కోట కలిగిన వనపర్తి శాసనసభ్యులు తోడి మేఘారెడ్డి హాజరయ్యారు మున్సిపల్ చైర్మన్గా ఇటీవలే నూతనంగా కాంగ్రెస్లో చేరిన బి ఆర్ ఎస్ కౌన్సిలర్ పుట్టపాకల మహేష్ ఎన్నికయ్యారు వైస్ చైర్మన్ పదవి కోసం ఇటీవల టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పాకనాటి కృష్ణ నామినేషన్ దాఖలు చేశారు ఈ రెండు పదవుల కోసం వీరిద్దరే నామినేషన్లు దాఖలు చేయడంతో వారు ఎన్నిక ఏకగ్రీవం అయింది మొత్తం వనపర్తి లో 33 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపల్ కౌన్సిల్లో బలాన్నిరూపణ పరీక్షకు 11 మంది కౌన్సిలర్లు డుమ్మా కొట్టారు చైర్మన్ ఎన్నికకు 13వ వార్డు కౌన్సిలర్ పుట్టపాక మహేష్ నామినేషన్ దాఖలు చేయగా కౌన్సిలర్ వెంకటేష్ సత్యం సాగర్ బలపరచగా మిగతా కౌన్సిలర్లు సభ్యులు ఆమోదం తెలిపారు వైస్ చైర్మన్ పదవికి 20 వార్డు కౌన్సిలర్ పాకనాటి కృష్ణ నామినేషన్ వేయగా కౌన్సిలర్ భువనేశ్వరి ప్రతిపాదించారు మిగతా కౌన్సిలర్లు ఆమోదించారు దీనితో చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కొత్తగా ఎన్నికైన పుట్టపాకల మహేష్ పాకనాటి కృష్ణలచే రిటర్నింగ్ అధికారి పద్మావతి ప్రమాణస్వీకారం చేయించారు అనంతరం నియామక పత్రాలను అందజేశారు ఈ ఈ బలపరీక్షకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, మహమ్మద్ సమ్మద్, ఉంగ్లం అలేఖ్య, భారతి ,కంచె రవి పెండెం నాగన్న యాదవ్, గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ ఖమరుని స బేగం, కాంగ్రెస్ పార్టీకి చెందిన బి రమాదేవి బొడ్డుపల్లి పద్మలు గైహాజరయ్యారు అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలింగ్ సభ్యులను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు మున్సిపల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి వారికి పూల మాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్ర మం లో పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, లక్కాకుల సతీష్, గంధం కృష్ణబాబు, జి అనిల్ కుమార్, ముంబాయి మన్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం

వనపర్తి : ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో పౌరులకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధమని, దాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఓటు హక్కు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి నిర్వహించిన 5కే రన్ కార్యక్రమానికి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా రాయించిన పాట సీడీ నీ ఆవిష్కరించారు. 5 కే రన్ ర్యాలీ పాలిటెక్నిక్ కళాశాల నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్ వద్ద యూ టర్న్ తీసుకొని అంబేడ్కర్ కూడలి ద్వారా బాలుర పాఠశాల వరకు చేరుకుని ముగిసింది. 5కే రన్ ర్యాలీలో విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటు ప్రాధాన్యత పై పాటలు, స్లోగన్ లు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లక్ష్మిబాయి, ఏ. ఒ భాను ప్రకాష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణినుషితా, ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి :టిఆర్ఎస్

నవతెలంగాణ -ఆత్మకూర్

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ డిమాండ్ చేశారు. అమరచింత తాహసీల్దార్ కార్యాలయంలో శనివారం వినతి పత్రం అందజేశారు. అమరచింత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.రైతు సమస్యలపై పోరుబాట.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలి. రైతులకు కాంగ్రెస్ 9న న చేస్తామని చెప్పిన రెండు లక్షల ఋణ మాఫి వెంటనే చేయాలి.పంటలు నష్ట పోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్ట పరిహారం ఇవ్వాలి.వరి ధాన్యం కి క్వింటాల్ కు మద్దతు ధర మీద 500/- బోనస్ ఇవ్వాలి అని.కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. పార్టీ అధినేత గౌరవ శ్రీ కేసీఆర్ గారి పిలుపు మేరకు, గౌరవ మాజీ ఎమ్మెల్యే శ్రీ చిట్టెం రాంమోహన్ రెడ్డి గారి ఆదేశాను సారం. శనివారం అమరచింత పార్టీ ఆధ్వర్యంలో అమరచింత తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అమరచింత ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం)పై తప్పుడు ఆరోపణలు ఖండన



ఆత్మకూరు: మున్సిపల్ అవిశ్వాసం వేరు అవినీతి అంశం వేరని మున్సిపల్ వైస్ చైర్మన్ సీపీఎం మండల కార్య దర్శి జి ఎస్ గోపి జిల్లా కమిటీ సభ్యులు.సీపీఐ(ఎం) రమేష్ మండల నాయకు లు. అజయ్, బుచ్చన్న,ఖండించారు. అమరచింత మండల కేంద్రంలో జిఎస్ భవనంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మున్సిపల్ అవిశ్వాసం వేరు అవినీతి అంశం వేరని వారు ఖండించారు. రెండింటిని ఒక దానితో పోలుస్తూ సీపీఐ(ఎం) పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ఈ సందర్భంగా వారు తీవ్రంగా ఖండించామన్నారు. .ఆరుగురు కౌన్సిలర్లతో అవిశ్వాసం పై సంతకాలు చేయించుకొని కలెక్టర్ వినతిపత్రం ఇచ్చిన వారు ఈ నెల నాలుగో తేదీన అవిశ్వాసం సందర్భంగా కేవలం నలుగురు కౌన్సిలర్లు హాజరయ్యి అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లకే నమ్మ కం లేని విధంగా వ్యవహరించిన తీరును ప్రజలు విస్మయ్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.సీపీఐ కౌన్సిలర్ విజయ రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ సీపీఐ మొత్తంగా అమరచింతలలో ఒక కౌన్సిలర్ ఉన్న వ్యక్తి చైర్మన్ కావాలని సీపీఐ(ఎం) కు చెందిన ఒక కౌన్సిలర్ ని కూడా తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించిన ఆయన తీరును సీపీఐ(ఎం) తీవ్రంగా విమర్శిస్తున్నదని దుయ్యబట్టారు.దేశవ్యాప్తంగా వామపక్షాలు బిజెపిపై పోరాడుతుంటే అమరచింతలో దానికి భిన్నంగా బిజెపి వారిని కలుపుకుపోయి అవిశ్వాసానికి వెళ్ళటం ఏమిటి అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.మున్సిపల్ అవినీతిపై పోరాడాలనుకుంటే బిజెపితో జత కట్టిన వారు బయటకు వచ్చి ఇంకా బిజెపి మినహా కలిసి వచ్చే పార్టీలన్నింటిని ఏకం చేసి అవినీతిపై పోరాటానికి సిద్ధం కావాలని హితవు పలికారు. చైర్మన్ పదవి ఆకాంక్షతో సిద్ధాంతాలను పక్కనపెట్టి ఏ పార్టీ అయినా కలుపుకొని పోయే ప్రమాదకర వ్యక్తులతిరును సీపీఐ(ఎం) ఎట్టి పరిస్థి తుల్లోనూ అంగీకరించబోదని హెచ్చరించారు.అవిశ్వాసం సీపీఐ(ఎం) ఆరో వార్డు కౌన్సిలరును నిర్బంధించామని తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.పార్టీ జారీ చేసిన విప్. కు కౌన్సిలర్లు అంగీకరి ంచి పార్టీ నిర్ణయాలకు కట్టిబడి ఉన్నారని అన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

పెబ్బేరు : పెబ్బేరు మండలం రంగాపూర్ శివారులో 44వ జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. 30 సంవత్సరాల వయస్సు గల వినాయక అనే కర్ణాటక బళ్లారికి చెందిన వ్యక్తి హైదరాబాదు నుండి బళ్లారికి వెళ్తుండగా రంగాపూర్ దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. సదరు వ్యక్తి హెల్మెట్ పెట్టుకున్నప్పటికీ వాహనం టైరు తలపై వెళ్లడంతో మెదడు చిట్లిపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసుకు సంబంధించి అందలేదని ఎస్ఐ తెలిపారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

వీపనగండ్ల : మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజు ఏఈఓ రజిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి సి వీరయ్య వివో ఏ ఈశ్వరయ్య గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎల్లమ్మ, హమాలీలు, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

వనపర్తి రూరల్ :వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ రామ థియేటర్ ముందుగల శ్రీ సత్యసాయిబాబా మందిరంలో ఆదివారం సత్యసాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఉచిత వైద్య శిబిరం నందు అవసరమైన వారికి డాక్టర్స్ సలహా మేరకు డ్రాప్స్, కళ్ళద్దాలు ,ఆపరేషన్లు, ఉచితంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | ఏప్రిల్ 07, 2024 | www.navatelangana.com



ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

• వ్యకాసం జిల్లా కార్యదర్శి నరసింహ

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కింద పని చేస్తున్న కూలీలకు గత మూడు నెలలుగా చెల్లించని పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. అన్ని మండల కేంద్రాలలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించాలని శనివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీలకు ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు స్పందించకుండా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే తాగునీరు వసతి, మెడికల్ కిట్లు, టెంట్లు సరఫరా చేయాలన్నారు. చాలా మంది వ్యవసాయ కార్మికులు ఉపాధ్యాయ పథకానికి వెళ్లడానికి ప్రయత్నిస్తుంటే క్షేత్రస్థాయిలో కిందిస్థాయి అధికారులు జాబ్ కార్డులు ఇవ్వకుండా సతాయిస్తున్నారన్నారు. తక్షణమే దరఖాస్తు పెట్టుకున్నా వారందరికీ జాబ్ కార్డులు జారీచేసి కోరిన వారందరికీ పని కల్పించాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు చింతం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి పీ.నరసింహ, కార్యదర్శి వర్గ సభ్యులు బాలస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

వెలాసిటీ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు



అచ్చంపేట : 2023-24 విద్యా సంవత్సరానికి గాను సీవీ.రామన్ నిర్వహించిన రాష్ట్ర ఒలంపియాడ్‌లో పట్టణంలోని వెలాసిటీ పాఠశాల విద్యార్థులు వైష్ణవి, లక్ష్మీకేతన, మోక్ష, కృతిప్ రెడ్డిలు ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి జిల్లాలో ద్వితీయ ర్యాంకులు సాధించారు. పాటల రచయిత చంద్రబోస్, డీఆర్‌డీఓ చైర్మన్ సతీష్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిభ అవార్డులు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

బాలుని కుటుంబ సభ్యులకు అప్పగింత



అచ్చంపేట : లింగాల గ్రామానికి చెందిన షణ్ముక్ తండ్రి గంగాధర్ హైదరాబాద్‌లో రెండో తరగతి చదువుతున్నాడు. సెలవు కావడంతో నానమ్మ పార్వతమ్మ బాబుని తీసుకుని అచ్చంపేటకు బయలు దేరారు. అచ్చంపేటలో బస్సుదిగి హోటల్‌లో భోజనం చేస్తుండగా బాబు కనబడకుండా వెళ్లి పోయాడు. ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. ఆమె అచ్చంపేట ఎస్సై రాములును కలిసి విషయం తెలిపింది. రాందాస్ కానిస్టేబుల్ వెంటనే స్పందించి బాబుని వెతికి తీసుకొచ్చి నాన్నమ్మకు అప్పగించారు.

బాధిత కుటుంబానికి డీఎన్ఆర్ ఆర్థిక సాయం

ఊరుకొండ : మండల కేంద్రానికి చెందిన గుమ్మకొండ అనిత(24) అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ ఉంటుందని భరోసా కల్పిస్తూ తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5 వేలు, కాంగ్రెస్ యువ నాయకులు కంఠం శ్రీశైలం రూ.2వేలు మొత్తం రూ.7 వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి వాల్మీకి, నాయకులు దార రాజు, ఆదినారాయణ, మ్యాకల శివకుమార్, ఆశీర్వాదం, గుమ్మకొండ శివ, పోలె రాజు, రమేష్, అంజి పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలి

• దాతలు పోల్దాస్ రాము, కొమ్ము మధు



తెలకపల్లి : ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని దాతలు పోల్దాస్ రాము, ఎంపీపీ కొమ్ము మధులు అన్నారు. మండల కేంద్రంలో గతవారం రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియం లీగ్ సీజన్-2 ఫైనల్ మ్యాచ్ శనివారం నిర్వహించగా ప్రథమ బహుమతి తెలకపల్లి రాయల్ కింగ్స్ విజయం సాధించారు. వీరికి సీల్డ్‌తో పాటు రూ.30వేల నగదు బహుమతిని దాత పోల్దాస్ రాము, రన్నర్‌గా తెలకపల్లి క్యాపిటల్స్ గెలుపొందగా వీరికి సీల్డ్‌తో పాటు రూ.15వేల నగదు బహుమతిని ఎంపీపీ కొమ్ము మధు అందజేశారు. కార్యక్రమంలో భరత్, ప్రసాద్, ఎంపీటీసీ ఆర్.రమేష్, మాజీ ఉప సర్పంచి నరహరి, బాబుసాగర్, చోటమియా, గ్రౌండ్ స్పాన్సర్లు ఆశీర్వాదం, శివయ్య ఆర్గనైజర్స్ భారీగారి లక్ష్మణ్, హర్షద్ రాజు, ఇరు జట్ల ప్లేయర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సామాజిక ఆర్థిక సమానత్వమే నాలక్ష్యం

• బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

బిజినేపల్లి : అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక సమానత్వమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం దళిత నాయకుడు మంగి విజయ్ ఇంట్లో వివిధ మండలాలకు చెందిన దళిత సంఘాల నాయకులతో సమావేశమై మాట్లాడారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో ఎస్సీ సామాజిక వర్గం ఓటర్లు 4 లక్షల మంది ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకుండా మాదిగలను అవమానం చేసిందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. 2015లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందని గుర్తు చేశారు. అప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఎస్సీ వర్గీకరణను ఆమోదించకపోగా, ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని అధికారం చేపట్టేందుకు మరోసారి ఎస్సీలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మంగి విజయ్, కొత్తపల్లి కుమార్, జోగు ప్రదీప్, ఐతోలు లక్ష్మయ్య, కాశన్న, చెన్నయ్య, విజయ్ కాంత్, లేట్ల అశోక్, డప్పు లక్ష్మణ్, ఊశన్న, శ్రీశైలం, పరుశరాములు తదితరులున్నారు.

అధిక మెజారిటీతో భరత్ ప్రసాద్‌ను గెలిపిదాం!

• ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

అఖండ మెజారిటీతో భరత్ ప్రసాద్‌ను గెలిపించుకుందామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక డీకే ఆర్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, భాజపా జిల్లా ఇన్చార్జి కే.సుధాకరరావు, ఎంపీ రాములు మాట్లాడుతూ రేపు జరగబోవు పార్లమెంటు ఎలక్షన్లో భాజాపవు 400 సీట్లు రావాలంటే భరత్ ప్రసాద్‌ను కచ్చితంగా మన నియోజకవర్గం నుంచి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని దండోరా నాయకులు, బిజెపి జిల్లా ఇన్చార్జి సుధాకర్ రావు, అసెంబ్లీ ఇన్చార్జి దిలీప్ ఆచారి, సుధాకర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య అధికారి స్వప్న అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి ఓఆర్ఎస్ ద్రావణం అందించి ఎలా తయారు చేయాలో డెమో చేసి చూపించారు. ఉదయం తొందరగా పని చేసేసుకొని నీడలో ఉండాలని, అత్యవసర పరిస్థితులలో గొడుగు వాడాలని, వీలైనంత వరకు ఎక్కువగా నీరు తాగాలని, ఎండలో కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. ఎండ సోడా తగిలి వాంతులు, విరోచనాలు అయితే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య చికిత్స చేయించు కోవాలన్నారు. జిల్లా నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 9వేలు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ వచ్చాయని, వాటిని ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్లకు గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ బాలరాజ్, హెల్త్ సూపర్వైజర్ గౌస్, ఆరోగ్య మహిళా కార్యకర్త స్వప్న, ఆశా కార్యకర్తలు ఫాతిమా హాజరయ్యారు.

కాల్వ మట్టి దాబాలకు అక్రమంగా తరలింపు

• పట్టపగలు వందలాది ట్రిప్పులు
• వార్త సేకరించిన విలేఖరితో ఫోన్లో మితిమీరిన మాటలు
• ఒక్క ఫోటో పేపర్లో రావోద్దని ఇంటికొచ్చి వార్నింగ్ ఇచ్చిన ఓ ట్రాక్టర్ యజమాని
• దొరికినప్పుడే దోచేసుకుందామన్నట్లు దాబా యజమాని తీరు





నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం రాయిచెడు, తాడూరు గ్రామాల పరిధిలో ఉన్న వ్యవసాయ పొలాల్లో కేఎల్ఐ కెనాల్ ఎక్స్టెన్షన్ కాల్వ పొడగింపుగా కొనసాగుతున్న ఇటీవల తవ్విన కాల్వ మట్టిని జేసీబీ, పదుల సంఖ్యలో ట్రాక్టర్ల సాయంతో ఇష్టానుసారంగా శ్రీశైలం-హైదరాబాద్ హైవేకి ఆనుకొని ఉన్న అచ్చంపేట మండల పరిధి శివారులో ఉన్న శ్రీ సాయి దాబా చుట్టుపక్కల మట్టిని లెవలింగ్ చదునుగా చేస్తూ అవసరాల కొరకు 5, 10 రోజుల నుండి తరలిస్తూ ఒక ట్రాక్టర్ మట్టి ట్రిప్పుకు రూ.500 చొప్పున చెల్లిస్తూ విలువైన మట్టిని సొమ్ము చేసుకుంటున్నారు. కాల్వ తవ్విన మట్టిపై కొందరు కన్ను వేసి మట్టి దోపిడికి కాల్వ కట్టలు బలహీనమవుతున్నాయి. అయినా అధికారులు ఎవరూ వీరిని నిలువరించే సాహసం చేయలేకపోతున్నారు. మరోవైపు వందలాది మట్టి ట్రాక్టర్లు ఓవర్ లోడుతో గ్రామాల మీదిగా వెళ్తుండడంతో గ్రామల ప్రజలు, వాహనదారులకు దుమ్ము ధూళి ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని పలువురి నుంచి తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యవసాయ పొలంలో కాలువ ముంపుకు గురైన రైతులు కాల్వ మట్టి కట్టలు తరలించి వ్యవసాయ సాగుకు విస్తీర్ణం పెరుగుతుందని అనే ఉద్దేశంతో మట్టిని ఇక్కడి నుంచి తరలిస్తున్నామని మా పొలంలో నుంచి వెళ్లిన కాలువ మట్టి మా ఇష్టం అంటూ కాల్వ తవ్వకాలకు పైసలు చెల్లించకుండానే కాల్వ పొడగింపు పనులు జరిపింద్రు పైసలు రానందుకు ఇదే ఉద్దేశ్యంగా పేర్కొంటూ మా పొలం మట్టి మేము మట్టిని తరలిస్తున్నామని రైతులు తెలుపుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు కాల్వ మట్టిని రవాణాగా ఇతర ప్రాంతాలకు తరలించవద్దని కాల్వ తవ్విన మట్టిని కాల్వ నిర్మాణానికి ఉపయోగపడుతుందని, తవ్వకాలలో జరిపిన మట్టి రాయి కూడా కాల్వకు ఉపయోగపడుతుందని ఇరిగేషన్ డీఈ మాణిక్ ప్రభు తెలిపారు. కాల్వ మట్టి తరలించకుండా సంబంధిత అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసి మట్టి అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడతామని శనివారం చరవాణిలో సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.

క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలి

• నీటి ఎద్దడి ప్రాంతాలలో తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు
• అధికారుల సమీక్షలో జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా



నవ తెలంగాణ- కందనూలు

వేసవిలో తాగునీటి సరఫరాలో జిల్లాలోని ఏ ఒక్క గ్రామం, పట్టణంలో సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి (రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్, కార్యదర్శి) శృతి ఓజా అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించగా నాగర్‌కర్నూల్ జిల్లాకు శృతి ఓజా ఐఏఎస్ అధికారిని నియమించారు. ఇందులో భాగంగా శనివారం ప్రత్యేక అధికారి శృతి ఓజా కలెక్టర్ ఉదయ్ కుమార్‌తో కలిసి ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లతో వేసవి తాగునీటి సరఫరా, సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో తాగునీటి డిమాండ్ ఎంత ఉంది, సప్లై ఎంత ఇస్తున్నామనే వివరాలను మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. పైప్‌లైన్ లీకేజీలు ఎక్కడ ఉండోద్దని, ఎస్‌డీఎఫ్ ద్వారా మిషన్ భగీరథ కొరకు మంజూరైన పనులు యుద్ధప్రాతిపదికన రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ బోరు బావులు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని ఎంపీడీవోలను ప్రశ్నించారు. ఎక్కడైనా హ్యాబిటేషన్‌లో మిషన్ భగీరథ నుంచి నీటి కొరత ఏర్పడితే వెంటనే స్థానికంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు సరఫరా చేయాలన్నారు. మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులపై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ముందుగా అన్ని చేతి పంపులు మరమ్మతులు చేయించాలన్నారు. వాటితో పాటు ప్రభుత్వ బోరుబావులు మరమ్మతులు చేయించి అవసరమైనప్పుడు తాగునీటి సమస్య వచ్చినప్పుడు నీటి సరఫరా చేసేవిధంగా చూసుకోవాలన్నారు. అవసరమైతే ప్రైవేట్ వ్యక్తుల వ్యవసాయ బోరు బావులు సైతం లీజుకు మాట్లాడి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపాలిటీ వార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేసుకొని, తాగునీటి సమస్యలను అధిగమించెందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి ఇంటికి సరిపడా తాగునీరు, నాణ్యమైన నీటిని సరఫరా చేసేందుకు ఇప్పటికే జిల్లాస్థాయి అధికారులను మండలస్థాయి ప్రత్యేక అధికారులుగా, మండలస్థాయి అధికారులను గ్రామ ప్రత్యేక అధికారులుగా నియమించామని, వారు క్షేత్రస్థాయిలో పర్యటించి వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో వాస్తవిక నీటి డిమాండు ఎంత ఉంది, మిషన్ భగీరథ ద్వారా ఎంత నీరు సరఫరా అవుతుంది, మిగిలిన నీరు సరఫరా ఏ విధంగా జరుగుతుంది, నీటి సరఫరాలో ఉన్న ప్రస్తుత సమస్యలు ఎంటి, ప్రత్యామ్నాయ మార్గాలు ఏ విధంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు చేసుకున్నారో నివేదికను గ్రామాల్లో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహిస్తున్నారా అని డీపీఓ కృష్ణను అడి తెలుసుకున్నారు. జిల్లాలో నీటి చర్యలపై తీసుకున్న అంశాల పట్ల శృతి ఓజా, సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా పర్యవేక్షణకై జిల్లా అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించాన్నారు. మున్సిపల్ పట్టణాలలో కమిషనర్లు, గ్రామాలలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలోని 20 మండలాల 461 గ్రామపంచాయతీలు, 4 మున్సిపల్ పట్టణాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపిస్తున్నామన్నారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్ణీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులుతో సరిచూసుకోని చర్యలు చేపడుతున్నామన్నారు. నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, 4 మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏఈలు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానం రద్దుకై సమరశీల పోరాటం

• ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్



నవ తెలంగాణ- కందనూలు

నూతన విద్యా విధానం రద్దుకై సమరశీల పోరాటాలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రజనీకాంత్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మూడవ మహాసభలు దిగ్విజయంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందనీ సమస్యల సుడిగుండంలో విద్యారంగాన్ని పడేశారన్నారు. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న నేటికీ సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీల బిల్స్ కాస్మోటిక్ చార్జీల యొక్క బిల్స్ ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. యూనివర్సిటీలో చదువుతా ఉన్నట్టు విద్యార్థులకు ఫిలోసిప్స్ స్కాలర్షిప్స్ ఇవ్వక విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపైన దృష్టి పెట్టకుండా ప్రైవేటు విద్యారంగానికి భూతమిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్మించడం తగదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి అమలు పరచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రూ.7వేల కోట్ల తక్షణమే చెల్లించాలన్నారు. స్కాలర్‌షిప్ పేరుతోనే చదువుకునే విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని ప్రైవేట్ యజమాన్యులు ముక్కు పిండి విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. దీనివల్ల అనేక మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. హాస్టల్లో పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఇప్పటి నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమైన చర్య అన్నారు. కార్పొరేట్ సంస్థ లకు ఈ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు. తక్షణమే కార్పొరేట్ సమస్యల పై చర్యలు తీసుకోవాల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు ఎండీ.సయ్యద్, తారాసింగ్, జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, రాజేష్, రామకృష్ణ, నాయకులు లలిత, తరుణ్, శివ , కార్తీక్, అజయ్, వినయ్, శివ పాల్గొన్నారు.

కార్మిక వర్గ పోరాటాల దిక్సూచి బీటీ రణదీవే







నవ తెలంగాణ- కందనూలు

కార్మిక వర్గ ఐక్యత కోసం అనునిత్యం శ్రమించి కార్మిక వర్గ దిక్సూచిగా నిలిచిన బీటీ రణదీవే వర్ధంతి సభను జిల్లా కేంద్రంలోని టౌన్ హమాలి కార్యాలయం దగ్గర రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ నరేంద్రలి మోడీ ప్రభుత్వం దేశానికి కావాల్సిన విద్యా, వైద్యం, ఉపాధి, నిరుద్యోగ సమస్య, కార్మిక వేతనం పట్టించుకోకుండా దేశంలో ఉన్న ప్రజలను రోజువారి ఆహారం అందకుండా నిత్యవసర ధరలు పెంచుతూ బడా పెట్టుబడిదారులకు రాయితీలిస్తూ పేద ప్రజలపై భారం మోపుతుందన్నారు. కాబట్టి అందరం ఐక్యమై దేశంలో ఉన్న మన సమస్యలు పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుండి 14 వరకు మహనీయుల స్ఫూర్తితో సామాజిక పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, టౌన్ అమాలి సంఘం అధ్యక్షులు వెంకట స్వామి, రామస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య బాల స్వామి, భవనయ్య, కురుమూర్తి పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో శనివారం గ్రంథాలయ ఆవరణలో బీటీ రణదీవే వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, తిమ్మస్వామి, గోవిందమ్మ, వసంత, వెంకటమ్మ, గుండమ్మ, దేవేంద్రమ్మ, రఘు, లక్ష్మి, పుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని కల్వకోలులో శనివారం బీటీ రణదీవే వర్ధంతి సభను నిర్వహించారు. సీఐటీయూ, ఆశ కార్యకర్తలు బీటీ రణదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దర్శనం, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, సీఐటీయూ నాయకులు శంకర్, ఆశా వర్కర్ యూనియన్ నాయకులు రమణమ్మ, జ్యోతి, లక్ష్మీ దేవమ్మ, సురేష్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : ప్రముఖ కార్మిక ఉద్యమ నాయకుడు బిటి రణదీవే వర్ధంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కే వెంకటేశ్వర్లు హాజరై బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

• రైతు దీక్షలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు డిమాండ్ చేశారు. శనివారం వీఆర్ఎస్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులకు మద్దతుగా రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులలో నీళ్లున్నా రైతుల పొలాలకు నీరు ఇవ్వకపోవడంతో రైతుల పంటలు ఎండిపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2 లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరి ధాన్యం క్వింటాళ్ళకు రూ.500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, ఎండిన పంటకు ఎకరాకు రూ.25 వేలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు నెలకు వెయ్యి రూపాయలతో పాటు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మికుల వినతి

కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు రావలసిన వేతన బకాయిలను వెంటనే విడుదల చేసి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతినెల వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ప్రతినెల 10వ తేదీ లోపు గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



అక్రమ కేసులు పెడితే భయపడేది లేదు

• బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

కొల్లాపూర్ : కాంగ్రెస్ పార్టీ అధికారా నేతల ఒత్తిళ్లకు తలొగ్గి భారాస కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు పెడితే సహించేదిలేదని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. 10 ఏళ్ల నిజం కేసీఆర్ అని అబద్దాలలో రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ పట్టణంలోని ఊరు పేట నుండి భారీ బైక్ ర్యాలీతో ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రోద్బలంతోనే భారాస కార్యకర్తలపై పోలీసులు అకారణంగా అక్రమ కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. స్థానికేతరుడు కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని మంత్రి జూపల్లి భుజాలపై ఎక్కించుకొని ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ ప్రాంత సమస్యలు మల్లు రవికి పట్టవని పదవి అలంకరణ కోసం అధికారం కోసమే తప్ప మరొకటి కాదన్నారు. ఈ ప్రాంత బిడ్డగా పార్లమెంటుకు పంపించేందుకు అందరూ ఆశీర్వదించాలన్నారు. తుక్కుగూడ వేదికగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన అబద్ధపు హామీలనే ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చేందుకు సిద్ధమైందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం, పదేళ్ల నిజమైన పాలన అందించిన భారాసల మధ్య జరుగుతున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్సు ఇవ్వలేని దద్దమ్మ ప్రధాని నరేంద్ర మోదీ అని ఆరోపించారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామన్న బీజేపీకి మద్దతు ఇవ్వొద్దని ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగను కోరారు. తనను పార్లమెంటుకు పంపిస్తే పేద ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ద్రోహులను ఓడించాలన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా బెదిరింపులకు పాల్పడినా భారాస నాయకులు కలిసికట్టుగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు రఘువర్ధన్ రెడ్డి, అభిలాశ్ రావు, ఎంపీపీలు, రజిత, సోమేశ్వరమ్మ పలువురు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



జన జాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు







నవతెలంగాణ -ఉప్పునుంతల

మండలంలోని వెల్టూరు, ఘటకాడిపల్లి, తిప్పాపూర్, దాసర్లపల్లి, దేవదారికుంట, తిరుమలాపూర్, రాయిచెడు గ్రామాల నుండి శనివారం తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు ఆర్టీసీ బస్సులలో అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

ఊరుకొండ : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో శనివారం నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభగోని వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక బస్సుల్లో భారీగా తరలివెళ్లారు.

పెద్దకొత్తపల్లి : హైదరాబాదులోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు మండలంలోని పెద్దకొత్తపల్లి నుండి మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, గంట్రావ్‌పల్లి నుంచి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, లక్ష్మణ రావు, సాతాపూర్ నుంచి గోపాల్ రావు, మారడుమాన్ దీన్నే నుండి జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య, చంద్రకల్ నుంచి మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రావు, పెదకారుపాముల నుంచి మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణుల ఆధ్వర్యంలో వెన్నచర్ల నుంచి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆదేశాల మేరకు ఎంపీటీసీ రవికుమార్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బాలస్వామి, సర్పంచ్ రాధా బాలస్వామి, ముచ్చుబోతు శంకర్, దేవుని తిమలాపురం నుంచి మాజీ సర్పంచ్ వి.సత్యం, ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభకు కాంగ్రెస్ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అభిమానలు బయలుదేరారు.

వెంకట్రామిరెడ్డి కి ఘన సన్మానం

నవతెలంగాణ- ఉండవెల్లి



తక్కశిల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా లక్క వెంకట్రామిరెడ్డి 10 విరమణ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యాశాఖ బంధువులందరూ ఘనంగా పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖులు బంధువులు హాజరై ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యాశాఖ తీరని లోటని విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని విద్యార్థి బృందం ఆయన పాటలు నృత్యాలతో అలంకరంగా కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీబాయి, పీఆర్టి జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి టిఆర్టి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ మండల విద్యాధికారి శివప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు హాజరయ్యారు.

జీవో 1334 ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

-అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈమెలమ్మ

జోగులాంబ గద్వాల: ప్రభుత్వం తక్షణమే జీవో ని ఉపసంహరించుకొవాలని,**అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈమెలమ్మ అన్నారు.** ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు పెన్షన్ ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్చార్జ్ బి డబ్ల్యు హేమలతకి ఈమెలమ్మ వినతిపత్రం ఇచ్చారు. గతంలో అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో 24 రోజుల పాటు సమ్మె చేసి పోరాటాల ద్వారా సాధించుకున్న టీచర్ కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను యథావిధిగామాలు చేస్తామని ప్రభుత్వాలు హామీ ఇచ్చి మరిచారన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వం 13 34 ఐసిడిఎస్ ఒకటి జీవో ద్వారా లక్ష రూపాయలు మాత్రమే బెనిఫిట్స్ ఇస్తామని చెప్పి 65 సంవత్సరాలు నిండిన టీచర్లు ఆయాలను ఇంటికి పంపేందుకు సిద్ధమైందన్నారు. సంవత్సరాల తరబడి ప్రజలకు సేవన అందించి నటువంటి వారిని అమాంతరంగా ఇంటికి పంపడం అంటే ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే జీవో ని ఉపసంహరించుకొవాలని తెలిపారు. ఈమెలమ్మ జిల్లా నాయకులు మోహన దేవి మాధమ్మ సీతమ్మ సిఐటియు జిల్లా కార్యదర్శి వి వి నరసింహ పాల్గొన్నారు

కార్మికులకు జీతాలు చెల్లించాలి: సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉగాది పండుగ ఉన్నందున మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని బకాయి చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ కు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. గద్వాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు ఎలక్ట్రిషన్ వర్కర్లు వాటర్ వర్కర్లు ఆఫీస్ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉగాది పండుగ ఉన్నందున మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలన్నారు. బకాయి ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ వెంటనే జమ చేయాలని, వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్మికులతో ఒక పూటనే పని చేయించాలని సబ్బులు నూనెలు డ్రస్సులు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కమిషనర్ స్పందిస్తూ రెండు నెలల జీతాలు వెంటనే ఇస్తామని రెండు నెలల పిఎఫ్, ఒక నెల ఈఎస్ఐ, జమ చేస్తామని మిగిలిన పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు విడతల వారిగా జమ చేస్తామని ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్మికులతో ఒక పూట పని చేపిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు .వెంకటస్వామి జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల పట్టణ అధ్యక్షులు రాజేష్ కమిటీ సభ్యులు రవి, రాము, బాలరాజు, జవాన్ పాండు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసమాజ్ పార్టీ సభ్యత్వ కార్యక్రమం



మక్తల్: ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ గారి ఆదేశాల మేరకు ధర్మ సమాజ్ పార్టీ సభ్యత్వాన్ని నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలో మక్తల్ నియోజకవర్గ నాయకులు ఎం. దశరథ్ శరత్ కుమార్ అడ్వకేట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు.కేవలం ముఖ్యమంత్రి తన కులానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తు తన కులానికి అన్ని పదవులు కట్టబెడుతూ కుల రాజకీయం చేస్తున్నాడని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ధర్మసమాజ్ పార్టీ జెండా ఎగరవేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ ప్రజల కష్టాల నుంచి బాధలనుండి విముక్తి కలిగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈశ్వర్, శివ రాజు, కురుమూర్తి ,లంబాడి ఆంజనేయులు ,నరసింహ, నగేష్ ,పాల్గొన్నారు.

6.75 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

నవ తెలంగాణ మరికల్

మరికల్ మండల శనివారం పోలీస్ స్టేషన్ పరిధిలో పసుపుల గ్రామానికి చెందిన ఎరుకలి చేన్నప్ప అనే వ్యక్తి గ్రామంలో రైస్ సేకరించి ఆటోలో మరికల్ తీసుకెళ్తుంటే మరికల్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. డిటి. కాలప్ప పంచనామా అనంతరం ఎరుకలి చేన్నపపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ శర్మ తెలిపారు.

6.760. లీటర్ల లిక్కర్‌ను పట్టివేత

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పంపల్లి గ్రామానికి చెందిన. తిరుపతి రెడ్డి అనే వ్యక్తి మరికల్ నుండి అక్రమంగా మద్యం తీసుకు వెళ్తుంటే మరికల్ పోలీసులు పట్టుకొని విచారించగా 6.760. లీటర్ల లిక్కర్ ను పట్టుకొని వాటి విలువ 3500/- రూపాయలు ఉంటుందని అట్టి మద్యం సీజ్ చేసి .తిరుపతి రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగిందని హెడ్ కానిస్టేబుల్ శర్మ తెలిపారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

- పాలమూరు పార్లమెంట్

స్వతంత్ర అభ్యర్థి రుద్రసంద్రం రామలింగం

నవతెలంగాణ -మక్తల్

పాలమూరు పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో అత్యధికంగా యువతని ఉందని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్ర సముద్రం రామలింగం పేర్కొన్నారు. 7 నియోజకవర్గాలలో యువతను పూర్తిగా మర్చిపోయిన రెండు జాతీయ పార్టీలు ఈరోజు లోక్సభ ఎలక్షన్లు ఉన్నాయని చెప్పి అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ రెండు కూడా మాయమాటలు చెప్పి యువత జీవితాలను నాశనం చేస్తున్నది ఆగ్రహ వ్యక్తం చేశారు.నిజంగా యువతపై కేంద్రానికి రాష్ట్రానికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు జిల్లాకు సంబంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు కాబట్టి జీవోలు తీయడం జీవోలు ఇవ్వడం చాలా సులువు దానికి ఇక్కడ పాలమూరు పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న వంశీచందర్ రెడ్డి గారు అనుకుంటే 7 నియోజకవర్గాల్లో యువత కోసం ఒకొక్క నియోజకవర్గానికి 50 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంవ ఏర్పాటు చేసే విధంగా ఉంది నిజంగా యువతపై చిత్తశుద్ధి ఉంటే ఈ పని చల్లా వంశీధర్ రెడ్డి గారు చేస్తారా ??అని అన్నారు అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్న అరుణమ్మ ప్రభుత్వం కేంద్రంలో ఉందన్నారు. మరి ప్రతి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని వారు అన్నారు. కాబట్టి ఏడు నియోజకవర్గాల్లో ఉన్నటువంటి యువత మొత్తం కూడా ఒక్కసారి ఆలోచించండి మీరు వేసే ఓటు ఎంత విలువైందో వాళ్ళిద్దరిలో ఎవరు గెలిచినా ఈ ప్రాంతంలో ఉండేవారు కాదు నేను స్వతంత్ర అభ్యర్థిగా బడిలో ఉంటుందా? నేను ఓడిన గెలిచిన పాలమూరులోనే ఉంటా కాబట్టి ఒక్కసారి ఆలోచించండి విలువైన వజ్రాయుధాన్ని వృధా చేయకండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు వెయ్యండి మీకై మీకోసం పాలమూరులోనే ఉంటా ప్రతి యువత కోసం పని చేస్తా.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మక్తల్ : కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మక్తల్ తాహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాటాడుతూ ఎన్నికల సమయం లో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు డిసెంబర్ 9 న చేస్తామని చెప్పిన రెండు లక్షల ఋణ మాఫీ వెంటనే చేయాలన్నారు.పంటలు నష్ట పోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్ట పరిహారం ఇవ్వాలి. వరి ధాన్యం కి క్వింటాల్ కు మద్దతు ధర మీద ఐదు వందలు బోనస్ ఇవ్వాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతి నిధులు,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు: కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జోగులాంబ గద్వాల్ ప్రభుత్వ వైద్య కళాశాల/ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ రెసిడెంట్స్ మరియు ట్యూటర్ లుగా ఉద్యోగాల నియామకం కొరకు తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసేందుకు జిల్లా సెలక్షన్ కమిటీ నోటిఫికేషన్ విడుదల చేసినది.ఇందులో భాగంగా, ప్రభుత్వ వైద్య కళాశాల మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా వున్న 7 ట్యూటర్ మరియు 22 సీనియర్ రెసిడెంట్స్ పోస్టుల భర్తీకి వాక్-ఇన్- ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసిన వారికి తాత్కాలిక నియామకం క్రింద గౌరవ వేతనం చెల్లించనున్నది. 31.03.2025 వరకు ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో తాత్కాలికంగా నియమించనున్నట్లు కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఎంపికైన సీనియర్ రెసిడెంట్ కు నెలకు రూ.92,575/-, ట్యూటర్ కు రూ. 57,700/- గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుంది. జిల్లాలో ఖాళీగా ఉన్న 2 అనాటమీ, 2 ఫిజియాలజి, 2 బయో కెమిస్ట్రీ , 1 ట్యూటర్ పోస్టులకు మరియు 1 అనాటమీ, 1 ఫిజియాలజి, 1 బయో-కెమిస్ట్రీ , 1 ఫార్మకాలజీ, 1 పాథాలజీ ,1 మైక్రోబయాలజీ , 1 ఫోరెన్సిక్ మెడిసిన్, 1 కమ్యూనిటీ మెడిసిన్ , 2 జనరల్ మెడిసిన్, 2 జెనెరల్ సర్జరీ , 1 సైకియాట్రి , 1 పీడియాట్రిక్స్ , 1 ఆర్థోపెడిక్స్ , 1 ఈ.ఎన్.టి , 1 ఆప్తమలజి ,1 ఓ.బి.జి, 1 రేడియో డయాగ్నోసిస్, 2 అనస్థీషియా, 1 డి.వి.ఎల్ సీనియర్ రెసిడెంట్స్ కాంట్రాక్ట్ పోస్టులకు భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు గాను ఈ నెల 10 వ తేదీన జోగులాంబ గద్వాల్ ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ లో ఉదయం వాక్-ఇన్- ఇంటర్వ్యూ నేరుగా నిర్వహించడం జరగనుంది. సీనియర్ రెసిడెంట్ పోస్టులకు ఎంబీబీఎస్‌తో పాటు ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ , ట్యూటర్ పోస్టులకు ఎంబీబీఎస్ అర్హత కలిగి తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ అయి ఉండాలి. అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూ సమయంలో దరఖాస్తుతో పాటు వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ సర్టిఫికెట్లను కచ్చితంగా తీసుకొని రావలసి ఉంటుంది. ట్యూటర్ మరియు సీనియర్ రెసిడెంట్ పోస్టులకు దరఖాస్తుదారుడి వయస్సు తప్పని సరిగా 31.03.2024 నాటికి 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండాలని , స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. నిబంధనల మేరకు అర్హత కలిగిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెలక్షన్ కమిటీ తెలియజేసినది.

తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి ప్రస్తుత పరిస్థితిలో త్రాగునీటి సరఫరా అంశంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత వారం జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాల పట్ల చేపట్టిన పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వచ్చే రెండు నెలల్లో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు అందరూ ప్రతిరోజు నాలుగు గ్రామాలను సందర్శించి ఎల్లో జోన్, ఆరెంజ్ జోన్ వివరాలను అందజేయలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గ్రామాలలో ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతి పంపులు బోరు మోటార్లు, పైప్ లైన్ ల మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను సక్రమంగా నిర్వహించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని వచ్చే రెండు నెలలు ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు తరతకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, జెడ్పి సీఈవో కాంతమ్మ, డిఆర్డిఓ నర్సింగరావు, డిపిఓ వెంకట్ రెడ్డి, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ డీఈలు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి రైతు పక్షపాతీ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కేసీఆర్ పిలుపుమేరకు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గద్వాల శాసనసభ్యుడు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు దీక్షలి కార్యక్రమము నిర్వహించడం జరిగినది.నీరు లేక ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి నష్టపరిహారంగా 25 వేల రూపాయలు ఇవ్వాలనీ, ధాన్యము కొనుగోలుపై క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని, వీటితోపాటుగా వారంటీ గ్యారెంటీ లేని ఆరు గ్యారెంటీ పథకాలను కూడా అమలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.గతంలో 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలించడం జరిగింది. వారి వల్ల సాధ్యం కానీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పదేళ్ల కెసిఆర్ గారి పాలనలోనే సాధ్యం కావడం జరిగింది. గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి పరచాలి ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే విషయం కేసిఆర్ గారికె సాధ్యం కావడం జరిగిందనీ. కెసిఆర్ గారు ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాలకె తెగించి పోరాడి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ నిర్మాణంలో మార్పులు చేసే విధంగా బంగారు తెలంగాణ వైపు అడుగులు వేశారు బంగారు తెలంగాణ అంటే వ్యవసాయంలో రైతు అభివృద్ధి చెందినప్పుడే వెన్నెముక లాంటి రైతు అభివృద్ధి చెందినప్పుడే బంగారు తెలంగాణ అవకాశం ఉంటుందని గ్రహించి రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. రైతులు పెట్టుబడి కోసం గ్రామాలలో ఉన్న పెద్ద పెద్ద భూస్వాముల వద్ద, సేట్ల వద్ద గంజిలలో ఉన్న సౌకర్ల వద్ద అప్పుల కోసం వెళ్లి ఎన్నో అవస్థలు, అవమానాలు పడేవారు కానీ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారు రైతుల పెట్టుబడి సహాయానికి రైతుబంధు అనే పథకాన్ని ప్రవేశపెట్టి వారికి రెండు పంటలకు పదివేల రూపాయలు అందించి దేవుడైన ఏకైక నాయకుడు కేసీఆర్‌ని గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీలు విజయ్ రాజారెడ్డి, జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ నాగిరెడ్డి మురళి నరహరి శ్రీనివాసులు దౌలు, ఎంపీటీసీ దౌలన్న మాజీ సర్పంచులు , గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, కె.టి దొడ్డి పార్టీ అధ్యక్షులు ఉరుకుందు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, సత్య రెడ్డి విక్రమ్ సింహారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చక్రధర్ రావు, హనుమంతు, రాధాకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి, తూం కృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్, షుకర్, మాజీద్, అజయ్ , వెంకటేశ్వర రెడ్డి, సాయి శ్యామ్ రెడ్డి, రామకృష్ణ శెట్టి, కృష్ణయ్య సార్ , ధర్మా నాయుడు, రిజ్వాన్, భగీరథ వంశీ, మహబూబ్ , నవీన్ రెడ్డి కురుమన్న , హరి ప్రసాద్ గౌడ్, ప్రభాకర్ గౌడ్ మోబీన్, నరేందర్ రెడ్డి, యుగంధర్ గడ్, బీచుపల్లి, నీలేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, రమేష్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి శ్యామ్, సీతారాములు, జానకీ రాములు, మధు, పూడూరు రఘు, రామాంజనేయులు, లక్ష్మన్న నరసింహులు, పరుశ, గంట రమేష్ , గంగాధర్ గౌడ్, గంజి పేట రాజు, విజయ్, పరశురాముడు, గోవిందు, ప్రవీణ్ , రాముడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఓపెన్ హౌస్

నవతెలంగాణ - ఇటిక్యాల



మండల పరిధిలో ఎర్రవల్లి చౌరస్తాలను సరస్వతి టెక్నో స్కూల్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఈ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. అదేవిధంగా కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే ఈ ఓపెన్ హౌస్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న పాఠాలను వివిధ రకాల బోధనోపకరణాలు, చార్టుల రూపంలో తయారు చేసుకుని తల్లిదండ్రులకు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ విధంగా చేయడం వలన తల్లిదండ్రులకు తమ పిల్లలు ఇంతవరకు చదువుకున్న ప్రతి సబ్జెక్టు లోని పాఠ్యాంశాలకు చార్టుల ద్వారా దృశ్య రూపంలో నేరుగా ప్రశ్నల్ని అడిగి సమాధానాలను వారి పిల్లలచే తెలుసుకోవచ్చు అన్నారు .ఈ విధంగా తమ పిల్లల ప్రతిభను గుర్తించవచ్చు అన్నారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శన తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , కరెస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు మధులిక, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాటం

• పి ఆర్ టి ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్గేరి కమలాకర్ రావు

నవ తెలంగాణ - ఉండవెల్లి

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని పి ఆర్ డి ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలిగేరి కమలాకరావు అన్నారు. శనివారం ఉండవెల్లి మండల పరిధిలోని తక్కశిల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేసిన అక్క వెంకట్రామిరెడ్డి పదవి విరమణ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఏ ప్రభుత్వం వచ్చిన వారికి సమస్యలు తెలిపి పరిష్కారం ఎందుకు ప్రయత్నం చేస్తామని ఎవరు ఎలాంటి అనుమానాల కు తావియ్యకుండా కలిసికట్టుగా పని చేయాలని వారు కోరారు. పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పాలెం రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమూల రేవంత్ రెడ్డి తో నాలుగు గంటలు సమస్యలపై చర్చించినట్లు వారు తెలిపారు. ప్రమోషన్లు బదిలీలు వెంటనే జరగాలని ఉపాధ్యాయులను అప్డేట్ చేయాలని. గెస్ట్ టీచర్లను సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు పిఆర్టిఓ సంఘం 75 వేల మంది సభ్యులతో కూడుకున్నదని నేడు అనేక సమస్యల పైన పోరాటం చేసే సమస్యలు సాధించుకుంటున్నట్లు వారు తెలిపారు. పి ఆర్ టి ఓ నాయకత్వంలో లక్క వెంకట్రామిరెడ్డి పనిచేసినందువలన. నేడు అనేకమంది సన్మాన కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమం జయప్రదం చేయడం జరిగిందని వారు తెలిపారు.మండల విద్యాధికారి శివప్రసాద్ మాట్లాడుతూ. తెలుగు ఉపాధ్యాయుడుగా లక్కం వెంకట్రాంరెడ్డి చేసిన సేవలు కొనియాడారు. అత్యధిక ఫలితాలు సాధించి ప్రావీణ్యత పొందిన ఉత్తమ ఉపాధ్యాయుల్లో అత్యధిక అవార్డులు పొంది పేరు సంపాదించిన వారిలో లక్క వెంకట్రాం రెడ్డి ఒకరని వారు కొనియాడారు.

నేడు గుడ్డెందొడ్డి లో ప్రీమియర్ లీగ్ సీజన్ 4

నవతెలంగాణ - ధరూర్



మండలంలోని గుడ్డెందొడ్డి గ్రామంలో ఉగాది పండుగ పర్వదినం శుభ సందర్భంగా భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 4 ఏర్పాటు చేశారు. ఈనెల 7 నుండి 10 వరకు ప్రీమియర్ లీగ్ సీజన్ 4 ప్రారంభం అవుతున్నట్లు బజరంగ్ దళ్ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.గెలుపొందిన వారికి మొదటి బహుమతి 15వేలు రెండో బహుమతి 10వేలు బహుమతి 5వేల రూపాయలు చొప్పున బహుమతుల ప్రధానోత్సవం ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు.

తుక్కుగూడ జాతరకు కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- గట్టు

మండలం, కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి బలిగేర మాచర్ల ఇందువాసి బాయిలగూడెం గొల్లఖాన్ దొడ్డి గ్రామాల జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతి ఆధ్వర్యంలో ఛలో తుక్కుగూడ జాత్రకు భారీ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ లీడర్లు కార్యకర్తలు, కుర్వ బజారి, కృష్ణారెడ్డి, కుర్వ ముక్కరయ్య, ఈరన్న, శీను, ఫిలిప్, కుర్వ ఈరన్న, తదితరులు పాల్గొన్నారు

ధరూర్: బండ్ల చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రం నుండి హైదరాబాద్ తుక్కుగూడలో జరగబోయే జన జాతర భారీ బహిరంగ సభకు కేటి దొడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గుంత బాయ్ శ్రీనివాస్, శేషాద్రి, సురేష్, జంగిలప్ప, రామకృష్ణ, మైబు, నరసింహ, ప్రతి గ్రామము నుంచి పెద్ద ఎత్తున జనాలు జన జాతర కార్యక్రమం విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

ఊట్కూర్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే జన జాతర కార్యక్రమానికి మండల కేంద్రమైన ఊట్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రత్యేక వాహనాల లో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ మండలం యువ నాయకులు ఎల్కోటి లక్ష్మీ కాంత్ రెడ్డి, ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి ,ఊట్కూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కొక్కు లింగం, మైనార్టీ నాయకుడు అర్షత్ , నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మక్తల్ :తుక్కుగూడ జన జాతర సభకు భారీగా తరలి వెళ్లిన మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జన జాతర సభకు వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జన జాతర సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ. రవికుమార్, గొల్లపల్లి నారాయణ, కావలి తాయప్ప, కృష్ణమూర్తి, కావలి ఆంజనేయులు, బోయ వెంకటేష్, %ు ఎ%9 వెంకటేష్, మందుల నరేందర్, గుంతలి శివకుమార్, జి.రవికుమార్, కల్లూరి గోవర్ధన్, వాకిటి శ్యామ్, మెస్కిన్ నాగరాజు, బోయ నరసింహ, ఫయాజ్ ,సాదిక్ అసముద్దీన్ , పెద్దింటి మల్లేష్ ,సురేష్ కుమార్, మెకానిక్ రాము, రత్న కుమార్, కృష్ణ, ఆంజనేయులు, వడ్డే బాలరాజు, నర్సింగ్, భాస్కర్, పాల్గొన్నారు.

మరికల్ : మరికల్ మండల కేంద్రము శనివారము తుక్కుగూడ జనజాతర సభకు. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి, నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జై వంశీ చందర్ రెడ్డి, జై వంశి చందర్ అన్నా , జై కాంగ్రెస్ అంటూ తుక్కుగూడ జనజాత సభకు బయలుదేరారు. ఈ సభకు మరికల్ మండల పరిధిలోని కన్మనూర్, మరికల్, తీలేరు, పెద్ద చింతకుంట ,రాకుండా, ఎల్లిగండ్ల, పసుపుల , ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు, జనార్ధన్ సత్యనారాయణ, తెలుగు శివ, బంగారు శీను, రమేష్ ,మున్నుస్వామి ,దండు రాములు ,రవి, మరికల్ మండల పరిధిలోని పలు గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు.

పదవులకు రాజీనామాలు చేసి చేరాలి

నవతెలంగాణ - మదనాపురం

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదవులను అనుభవించిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడు కనీసం తమ పదవులకు రాజీనామాలు చేసే యోగ్యత ఎందుకు కలగడం లేదని,పదవులకు రాజీనామాలు చేసి ఇతర పార్టీలో చేరాలని మండల జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.పార్టీలో పని చేసినట్లు అత్యంత ప్రీతిగా వ్యవహరించిన కొందరు నాయకులు గత ఎన్నికలలో ఏ విధంగా పని చేశారో కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.కేవలం స్వలాభం కోసం మాజీ ఎమ్మెల్యే ఆలతో ఆత్మీయులుగా ఉన్నట్లు నటించి అవసరాన్ని తీర్చుకున్నట్లు ఉందని విమర్శలు గుప్పించారు.కార్యకర్తలు అధైర్య పడొద్దని అందరికి అండగా ఉంటామని ధైర్యానిచ్చారు.కార్యక్రమంలో పీఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు,మండల అధ్యక్షులు బిట్ల యాదగిరి,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మండల నాయకులు ఆవుల బాలకృష్ణ, అచ్యుత రెడ్డి,దేశీ వెంకటేష్,శ్రీనివాసులు,మనోజ్ కుమార్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు కావలి రాములు,సరస్వతి, నాయకులు, పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సత్యంకు పితృ వియోగం

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామ మాజీ సర్పంచ్ వాకిట సత్యం తండ్రి వాకిట సవరన్న శనివారం నాడు అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ,మండల నాయకులు కలిసి వాకిట సత్యం కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,కాంగ్రెస్ మండల నాయకులు కారెడ్డి రవీందర్ రెడ్డి,జానయ్య శ్రీను,శేఖర్ రెడ్డి,రామకృష్ణ తదితరులు ఉన్నారు.



వ్యవసాయ చట్టాలపై అవగహాన

నారాయణపేట రూరల్ : న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏక్లాస్‌పూర్, బైరంకొండ గ్రామాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమం చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే.లక్ష్మిపతి గౌడ్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సురేష్ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల గురించి, వ్యవసాయ చట్టాల గురించి వివరించారు. చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే.లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ పౌరులు 3లక్షల సంవత్సర ఆదాయం కంటే తక్కువ ఉన్నవారు మహిళలు మొదలైన వారికి ఉచితంగా న్యాయ సలహాలు గానీ న్యాయ సేవలు గాని అందిస్తామన్నారు. ఎల్లవేళలా మీ యొక్క న్యాయపరమైన సందేహాలు సలహాలు పొందడానికై కొత్తగా టోల్ ఫ్రీ నెంబర్ 15100 మనకు అందుబాటులో వచ్చిందన్నారు. దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. సీనియర్ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ రైతులు తమ పొలాలని మట్టి పరీక్షలు చేయించుకుని ఆయా పంటలు వేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి శరత్‌చంద్ర మాట్లాడుతూ రైతులు దళారీలు అమ్మే విత్తనాలు కొనరాదని, లైసెన్సు పొందిన షాపుల్లో మాత్రమే ఆయా క్రిమిసంహారక మందులు విత్తనా లు కొనాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, పారలీగల్ వాలంటరీలు ఆశప్ప, అన్నమ్మ, రూపిక, శారద, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్పెషల్ ఆఫీసర్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో వాటర్ బెల్ అమలు



కోస్గి : రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఒంటిపూట బడి అయినప్పటికీ విద్యార్థులు ఎండల తీవ్రతకు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. విద్యార్థులు ఆరోగ్యం కాపాడడం కోసం ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. మండలపరిధిలోని ముశ్రీఫా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా వాటర్ బ్రేక్ పేరిట వాటర్ బెల్ అమలు చేస్తున్నారు. రోజువారి పీరియడ్ బెల్స్‌తో పాటు 5నిమిషాల పాటు వాటర్ బెల్ మోగిస్తున్నారు. ఆ సమయంలో విద్యార్థులు నీళ్ల తాగేందుకు సమయం కేటాయించి అందరు నీరు తాగేలా పర్యవేక్షిస్తున్నారు. ఇందుకు పాఠశాల సోషల్ టీచర్ రాజశేఖర్ మూర్తి స్వంత ఖర్చులతో మినరల్ వాటర్‌తో మట్టి కుండలు ఏర్పాటు చేసి చల్లటి మంచినీరు విద్యార్థులకు అందేలా చేశారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు పాఠశాలలో సమయంలో మూడుసార్లు నీరుతాగే అవసరం గుర్తు చేస్తూ వాటర్ బెల్ మొగిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు మధ్యాహ్నం వరకు ప్రతి విద్యార్థి కనీసం 1.5 లీటర్ల నీళ్ల తాగేలా ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నారు. వడ దెబ్బ, డీహైడ్రేషన్, బీపీ పడిపోవడం, యూరిన్ ఇన్ఫెక్షన్స్, చర్మ జీర్ణ సంభంద అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఈ కార్యక్రమం అమలు చేసినట్లు సైన్స్ టీచర్ వార్ల మల్లేశం తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు పుల్లప్ప, ఉపేందర్, మాధవరెడ్డి, శ్రీదేవి, శకుంతల, సుధారాణి, సీఆర్‌పీ జియా ఉద్దీన్ పాల్గొన్నారు.

సర్వే నెంబరు 1లో భూమి సాహా ...?

- సర్వే నెంబరు 1/అ లో 4గుంటల భూమి స్వాహా చేశారు
- సర్వే నెంబర్ 1 లో 30గుంటల అసలు పట్టాదారు ఎవరు?
- పాత పోస్ట్ ఆఫీస్ స్థలం ఎవరిది..!?



మరికల్ : మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందుగల భాగంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 1/అ లో ఉన్న 30గుంటల భూమిలో అదనంగా మరో 04 గుంటల భూమిలో దుకాణాల పేరిట, పాత పోస్ట్ ఆఫీస్ పేరిట, ఇండ్ల నిర్మాణం పనులు చేశారని, మరికల్ గ్రామ ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. 30 గుంటల భూమిలో అదనంగా ఉన్న 04 గుంటల భూమి స్థలమును ఎందుకు సర్వే చేయలేకపోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. 04 గుంట భూమిలో నిర్మాణాలు చేసిన ఇండ్లు, పాత పోస్ట్ ఆఫీస్, పలు దుకాణాల, ఇండ్ల స్థలం, ఎవరు ఎవరికి అమ్మారు. అసలు 30 గుంటల భూమి పట్టాదారు ఎవరి పేరు మీద కలదు, 30 గుంటల భూమి పట్టాదారు ఎవరు? ఇట్టి విషయంపై మండల రెవెన్యూ శాఖ, జిల్లా అధికారులు, మరికల్ మండల ప్రత్యేక శాఖ అధికారులు విచారణ చేపట్టాలని మరికల్ మండల ప్రజలు గత 15 రోజులుగా చర్చలు జోరుగా గ్రామంలో కొనసాగుతున్నాయి. కేవలం 04 గుంటల భూమి పాత పోస్ట్ ఆఫీస్, పలు దుకాణాలను రహదారిని వదిలిపెట్టి మండల సర్వే అధికారులు సర్వే చేసి చూపించడం జరిగిందని ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. ఇటీవల మండల సర్వే అధికారులు సర్వే నంబర్ 1/అ లో సర్వే చేసిన లెక్క ప్రకారం 04 గుంటల భూమి వదిలిపెట్టి సర్వే చేశారని చర్చించుకుంటున్నారు. పాత పోస్ట్ ఆఫీస్, ఇండ్లు కట్టడాలు, పలు దుకాణాలు, సర్వే చేస్తే 30 గుంటల భూమి లెక్క వస్తుందని చర్చించుకుంటున్నారు. మరికల్ మండల సర్వే, రెవిన్యూ అధికారులు పాత పోస్ట్ ఆఫీస్, కట్టిన ఇండ్లు, పలు దుకాణాలను ఎందుకు వదిలిపెట్టి సర్వే చేశారని పలు సంఘాల నాయకులు సర్వే అధికారులు, మండల రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా నిర్మాణాలు చేసిన వాటి పట్టాదారు ఎవరు, వారికి అమ్మినవరు ఎవరు డాక్యుమెంట్లను ఎందుకు అడగట్లేదు డాక్యుమెంట్లు ఆడకుండానే సర్వే చేయడం ప్రజలు చర్చించుకుంటున్నారు. సర్వేనెంబర్ 01 లో నక్షాలలో పాత పోస్ట్ ఆఫీస్ అని చూయించడం ఎంతవరకు సమంజసమని ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. 30 గుంటలు భూమి అసలు పట్టాదారు ఎవరు? అమ్మిన డాక్యుమెంట్ వర్తిస్తుందా? నకిలీ పట్టాదారులు అమ్మిన డాక్యుమెంట్ వర్తిస్తుందా? జోరుగా చర్చించుకుంటున్నారు. మరికల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న సర్వే నంబర్ 1/అ లో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని నారాయణపేట జిల్లా కలెక్టర్‌ను మరికల్ పట్టణ ప్రజలు పలు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

వాటర్ ఫిల్టర్‌ను బహుకరణ



మాగనూర్ : మండలం నేరడగం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడి, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినందుకు నారాయణపేట జిల్లా మాగనూరు మండలం నేరడగం ప్రాథమిక ఉన్నంత పాఠశాలకు శిక్షణ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ ఆమని వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి వెంకటయ్య మాట్లాడుతూ ప్రాథమిక విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందడంలో శిక్షణ ఫౌండేషన్ వారు అందించిన అభ్యసన పుస్తకాలు చాలా ఉపయోగపడ్డాయన్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడుతూ ఈ అభ్యసన పుస్తకాలు పూర్తి చేయించడంలో ఉపాధ్యా యులు పావని, శ్రీవిద్య సురేష్ చాలా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావని, శ్రీవిద్య, సురేశ్, అల్తాఫ్, సీఆర్‌పీ ఎల్లా గౌడ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఏర్పాట్లు చేయండి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట రూరల్

తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ, ఇంటర్ పరీక్షలు ఏప్రిల్ 25 నుండి ప్రారంభం కానున్న సందర్భంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో లైన్ డిపార్ట్మెంట్ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జరగబోవు ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సీ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మూడు ఎస్ఎస్‌సీకి సెంటర్, 750 మంది విద్యార్థులు, ఇంటర్‌కు నాలుగు సెంటర్లు, 1,178 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, డీటీఓ యాదగిరి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఏసీజీఈ రమేష్, వైద్యశాఖ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల ధర్నా

- తెలంగాణ వ్య.కా.సం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మద్దతు
- ఉపాధి కూలీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి



నవతెలంగాణ - నారాయణపేట రూరల్

గత 3 నుండి 4 నెలలుగా ఉపాధి కూలీల బిల్లులను పెండింగ్‌లో ఉంచడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు విమర్శించారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర జరిగిన ఉపాధి కూలీల ధర్నాలో ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 చెల్లించాలని సంవత్సరంలో 200 పని దినాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. .చెమటోడ్చి, పనిచేస్తున్న ఉపాధి కూలీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. నారాయణపేట జిల్లాలో తమ సంఘం ఆధ్వర్యంలో గతవారం రోజులుగా 100 గ్రామాలకు పైగా ఉపాధి పని ప్రదేశాలను సందర్శించారని ఎక్కడ కూడా ఉపాధి కూలీలకు మంచి నీళ్ల, టెంట్లు, ప్రథమ చికిత్స వైద్య కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర కనీస సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేయడం లేదని విమర్శించారు. ఎండ తీవ్రత పెరుగుతోందని ఇప్పటికైన ప్రభుత్వం స్పందించాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలప్ప, గోపాల్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు గడ్డపార, పావుడ, గంప తదితర పనిముట్లు వెంటనే అందించాలన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిలయ్య గౌడ్, రైతు సంఘం జిల్లా నాయకులు మహేష్ కుమార్ గౌడ్, తదితరులు ఉపాధి హామీ కూలీల కష్టాల గురించి, కూలీల గురించి మాట్లాడారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీహర్షకు వివిధ డిమాండ్లతో వినతిపత్రాన్ని సమర్పించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ ధర్నాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు హనుమంతు, బాలకృష్ణ, జోగు శంకర్, దేవప్ప, శంకరమ్మ, ఇందిరమ్మ, జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పని ప్రదేశంలో తాగినీటి సౌకర్యం కల్పించాలి

- ఉపాధి కూలీలకు కనీస వేతనం వచ్చేలా పని కల్పించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధి హామీ కూలీలకు రోజువారి కనీస వేతనం వచ్చేలా పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు శనివారం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన ఊట్కూరులో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా పని కల్పించి కూలీలను ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పనులను ప్రణాళిక ప్రకారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పనులకు వచ్చే కూలీల పేర్లను మస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలన్నారు. రోజుకు ఎంత కూలీ పడుతుందని అక్కడ పనిచేస్తున్న కూలీలను అడిగి తెలుసుకున్నారు. గతవారం కిందట ఎంత పని చేశారని, ఎంత కూలీ పడిందని కూలీలను అడిగి తెలుసుకున్నారు.

ఉపాధి కూలీలకు పని చేసే చోటా తాగు నీరు ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. తాగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలించారు. అంతకుముందు కలెక్టర్ మండల పరిధిలోని తిప్రస్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. వరి ధాన్యం నాణ్యతగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఊట్కూర్‌కు వెళ్లే దారిలో ఇరువైపుల గల రెండు రైస్ మిల్లులను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, వ్యవసాయ శాఖ ఏఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పేట జిల్లాలో తాగునీటి సమస్య లేదు : అదనపు కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట రూరల్

నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ఈ వేసవి కాలంలో తాగునీటి సమస్య ఉండబోదని, జిల్లా ప్రజల అవసరాలకు సరిపడా తాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని 172 గ్రామాలకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు (రిజర్వాయర్) నుంచి చందాపూర్ కుసుమద్ పల్లి నీటిశుద్ధి కేంద్రం ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోందని, కోయిల్ సాగర్‌లో ప్రస్తుతం 0.83 టీఎంసీల నీళ్ల నిల్వ ఉన్నాయన్నారు. ఈ వేసవి కాలంలో కోయిల్ సాగర్ నుంచి సరఫరా అయ్యే తాగునీటికి ఎలాంటి కొరత ఉండదని అదనపు కలెక్టర్ చెప్పారు. జూరాల వెనుక జలాల నుంచి జిల్లాలోని 59 గ్రామాలకు పారేవుల, నందిమల్ల పథకాల ద్వారా తాగునీటి జరుగుతోందని, ఈ వేసవికి జూరాలలో నీళ్ళు తగ్గినా సంగం బండ రిజర్వాయర్ లో అందుబాటులో ఉన్న 0.7 టీఎంసీల నీళ్లల్లో 0.5 టీఎంసీలు తాగునీటికి వినియోగించుకునే అవకాశం ఉంటుందని, ఆయా పథకాల నుంచి కూడా తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం ఉండదని తెలిపారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మన్యం కొండ నీటి శుద్ధి కేంద్రం ద్వారా 180 గ్రామాలకు తాగునీటి సరఫరా నిత్యం జరుగుతోందని చెప్పారు. శ్రీశైలం నది జలాల నుంచి జూలై 15 వరకు నిరంతరం నీటి సరఫరా ఉంటుందని ఆయన వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 280 గ్రామ పంచాయతీలలో 1,312 బోర్ వెల్స్ ఉన్నాయని, వాటిలో 300 బోర్ల కు మరమ్మతులు పూర్తయ్యాయని, జిల్లాలోని వివిధ గ్రామాలలో 120 కొత్త బోర్లు వేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు ఆయా గ్రామాల పరిధిలో 462 చేతి పంపులు ఉండగా వాటిలో 141 చేతి పంపుల మరమ్మతులు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 4 వేల మీటర్ల పైప్ లైన్ల మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలోను పట్టణ వాసులకు ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల జనాభా అవసరాలకు ప్రతినిత్యం 7.30 ఎంఎల్‌డీల తాగునీరు అవసరం ఉండగా మిషన్ భగీరథ ద్వారా మన్యం కొండ నీటి శుద్ధి కేంద్రం నుంచి రోజు 7.30 తాగునీటి సరఫరా జరుగుతుందని చెప్పారు. ఒకవేళ భగీరథ తాగునీటి సరఫరాలో ఏదైనా ఆటంకం కలిగితే పట్టణంలోని 104 పవర్ బోర్ల ద్వారా ప్రత్యామ్నాయంగా అన్ని వార్డులకు తాగునీటి సరఫరా చేస్తారని తెలిపారు. మక్తల్ మున్సిపాలిటీలో 16 వార్డుల జనాభా అవసరాలకు నిత్యం 2.80 ఎంఎల్‌డిల తాగునీరు అవసరం ఉండగా మన్యంకొండ నీటిశుద్ధి కేంద్రం ద్వారా రోజూ 2.80 తాగునీటి సరఫరా జరుగుతోందని, ఈ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 140 పవర్ బోర్లతో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సరఫరా చేసే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని16 వార్డుల జనాభా అవసరాలకు గాను 3740 కేఎల్‌ల తాగునీరు అవసరముండగా మిషన్ భగీరథ ద్వారా 1390 కే ఎల్ ల నీటి సరఫరా జరుగుతోందని, స్థానికంగా ఉన్న పవర్ బోర్ల ద్వారా 6069 కే ఎల్ ల నీటి సరఫరా జరుగుతోందని, ఈ మున్సిపాలిటీలోనూ పట్టణ వాసులకు ఈ వేసవిలో తాగు నీటి తిప్పలు ఉండవు అని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోనీ అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో మిషన్ భగీరథ శాఖ ద్వారా ప్రతిరోజు నీటి సరఫరా పై పర్యవేక్షించడం జరుగుతుందని వెల్లడించారు.

మాడల్ అంగన్వాడీ ప్రీ స్కూల్ వార్షికోత్సవం



నవ తెలంగాణ - నారాయణపేట రూరల్

మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ ప్రాంతంలో కొనసాగుతున్న మోడల్ అంగన్వాడీ ప్రీ స్కూల్ వార్షికోత్సవం శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ పుత్సవంలో డీడబ్ల్యూఓ నర్సింహ, జెడ్పీ ఇంచార్జీ సీఈఓ జ్యోతి, ఇంచార్జీ సీడీపీఓ శ్రీలత పాల్గొనగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడల్ అంగన్వాడీ ప్రీ స్కూల్‌ను ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిందని, ఈ ప్రీ స్కూల్ నిర్వహణ తీరు బాగుందని, స్కూల్‌ను కొనసాగిస్తున్న మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ప్రీ స్కూల్‌లో పాఠ్యాంశాలు బోధిస్తున్న అంగన్వాడీ టీచర్లు, పిల్లలకు సపర్యలు చేస్తున్న ఆయాలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రయోగాత్మకంగా ఏడాది కింద ప్రారంభించిన ఈ ప్రీ స్కూల్ సత్ఫలితాలు ఇస్తుందని, స్కూల్ నిర్వహణను ఇంకా మెరుగు పర్చేందుకు చిన్నారుల తల్లులు తమ తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ఒకవేళ ఇప్పటికిప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వకపోయినా తర్వాత ఇక్కడి అంగన్వాడీ టీచర్లకు ఫోన్ చేసి చెప్పాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కార్యక్రమ ప్రారంభోత్సవ పాట (వెల్ కమ్ సాంగ్)తో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ప్రీ స్కూల్ చిన్నారులు తమ అభినయంతో కలెక్టర్‌తో పాటు అక్కడున్న వారందరినీ ఆకట్టుకున్నారు. అయితే కార్యక్రమానికి వచ్చిన వారిలో కొందరు మాతృమూర్తులు ప్రీ స్కూల్ నిర్వహణపై తమ తమ సలహాలు, సూచనలు, అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

మా పాపను ఇక్కడ చేర్పించి కేవలం రెండు వారాలే అయింది..

ఇది వరకు అంగన్వాడీకి వెళ్తామంటే ఇంటి దగ్గర మారాం చేసి ఏడ్చేది. ఈ ప్రీ స్కూల్‌లో చేర్పించిన తర్వాత చక్కగా మాటలు నేర్చుకుంటోంది. రోజూ ఉద యం 7గంటలకే అంగన్వాడీ బడికి పోదామని వాళ్ళ నాన్నని నిద్ర లేపుతుంది.

\- మమత, ప్రైవేట్ పాఠశాల టీచర్, నారాయణపేట

మీరే నాకు స్ఫూర్తి సార్..

కలెక్టర్ సార్ మీరు మా అబ్బాయిని మోడల్ అంగన్వాడీ స్కూల్‌కి పంపించినట్లు పేపర్లలో వచ్చింది. అది చూసిన తర్వాత నేను కూడా నా కొడుకును ఈ ప్రీ స్కూల్‌లో చేర్పించాను. ఈ స్కూల్‌లో చిన్న పిల్లలకు ప్రయోగాత్మకంగా చదువు చెబుతున్నారు. నర్సరీ స్థాయిలోనే పిల్లలు చేతుల పరిశుభ్రత గురించి ఇంటికి వచ్చి మాకు చెబుతున్నారు. ఈ ప్రీ స్కూల్‌లో ఎంత వరకు ఉంటే అంత వరకు నా కొడుకును చదివిస్తాను. మీ స్ఫూర్తితోనే నా మిగతా ఇద్దరు కూతుర్లను కూడా ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో చదివిస్తున్నాను.

-పర్వీన్ బేగం, ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయురాలు

నా కొడుకు 12 కథలు చెబుతున్నాడు..

ఈ ప్రీ స్కూల్‌లో చిన్నారులకు ఆట పాటలతో చదువు నేర్పిస్తున్నారు. ఇక్కడ చదువుతున్న నా కొడుకు ఇంటికి వచ్చి 12 కథలు చెబుతున్నాడు. నాకు చాలా సంతోషంగా ఉంది.

-మంజుల, ప్రీ స్కూల్ చిన్నారి తల్లి

ప్రైవేట్ స్కూల్ కంటే బాగుంది..

ఈ అంగన్వాడీ స్కూల్ ప్రైవేట్ స్కూల్ కంటే ఎంతో బాగుంది. ప్రైవేట్ స్కూళ్ళల్లో కూడా ఇంత చక్కగా చదువు చెప్పే పరిస్థితి లేదు. ఈ మాడల్ అంగన్వాడీ పిల్లలకు ఒకే రకమైన స్కూల్ యూనిఫామ్ ఉంటే బాగుంటుంది.

\- అనురాధ, ప్రీ స్కూల్ స్టూడెంట్ తల్లి

రంగులన్నీ చకచక చెప్తాడు..

మా బాబును ఈ ప్రీ స్కూల్‌లో చేర్పించిన తర్వాత చాలా చురుకుగా మారాడు. ఇక్కడి టీచర్లు చాలా మంచిగా చదువు నేర్పిస్తున్నారు. పిల్లలకు చదువంటే భయం ఉంటుంది. కానీ ఇక్కడికి వచ్చేందుకు పిల్లలు ఎంతో ఇష్ట పడుతున్నారు. నా కొడుకు కలర్స్ రంగుల పేర్లు ఇంగ్లీష్‌లో చకచక చెబుతున్నాడు.

\- వనిత, ప్రీ స్కూల్ చిన్నోడి తల్లి, నారాయణపేట

ఎండ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట రూరల్

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయం నుండి ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు నారాయణపేట ఆరెంజ్ అలర్ట్‌గా ప్రకటించిందని రానున్న మూడు రోజుల లో ప్రజలు ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని కలెక్టర్ తెలిపారు. బయటకు వెళ్ళితే తెల్లటి వస్త్రాలు, టోపీ ధరించాలన్నారు. 11గంటల నుండి సాయంత్రం 4గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఎండాకాలంలో మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్, టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని, చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడ దెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్ళ నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ అస్పత్రులలో సంప్రదించి చికిత్స, అవసరమైన మందులు పొందాలన్నారు. ఓఆర్‌యస్ ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ అవసరమైన అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.